


RNI NO. TELTEL/2014/61071

# జన తెలంగాణ

తెలుగు దిన పత్రిక

PUBLISHED PROM:HYDARABAD,KARIMNAGAR,KAMMAM,V IZAYAWADA,KADAPA,THIRUPATHI

సంపుటి : 14 సంచిక :99 | శనివారం ఆగస్ట్ 01, 2026 | ఎడిటర్ - ఆర్. చైతన్య | పేజీలు 6 | వెల-5

## పీఎం కిసాన్ పథకం.. మరో ఐదేళ్లు




2లో



## భోగాపురానికి ఎయిరిండియా షెడ్యూల్ ప్రకటన

ప్రధాని నరేంద్ర మోదీ శనివారం ప్రారంభించనున్న భోగాపురం ఎయిర్‌పోర్టులో ఆగస్టు 17 నుంచి విమానాల రాకపోకలు మొదలవుతాయి. ఈ నేపథ్యంలో ఎయిరిండియా అక్టోబర్ 24 వరకు ఫ్లైట్ షెడ్యూల్‌ను ప్రకటించింది. హైదరాబాద్–భోగాపురం మధ్య రోజుకు 5 సర్వీసులు, బెంగళూరు–భోగాపురం మధ్య రోజుకు రెండు సర్వీసులతో పాటు, ఆది, శుక్రవారాలు మినహా మిగిలిన 5 రోజులు మరో సర్వీసును నడుపుతామన్నారు. విజయవాడ–భోగాపురం మధ్య రోజుకు 4 సర్వీసులు నడపనున్నట్లు ఎయిరిండియా తెలిపింది.

## బొత్స అయినా జగన్‌కి హితవు చెప్పాలి!:

మంత్రి నిమ్మల రామానాయుడు



కాకినాడ: జగన్ పాలనలో పోలవరం ప్రాజెక్టు నిర్వీర్యమైందని మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శించారు. పోలవరం ఎడమ కాల్వ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని చెప్పారు. కాకినాడలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రోడ్డు ప్రమాదంలో గొర్రెల కాపరి దానయ్య మృతిచెందితే జగన్ ఎందుకు పరామర్శించలేదని ప్రశ్నించారు.

2లో



# ఉపాధి, ఉద్యోగాల కల్పనపై సీఎం దృష్టి

## టామ్‌కాంకు కొత్త బాధ్యతలు అప్పగింత

**డ్రైవింగ్, విదేశీ ఉద్యోగాలకు ప్రత్యేక శిక్షణ స్కిల్ యూనివర్సిటీలో రీసెర్చ్ సెంటర్ ఏర్పాటు**

**అధికారులతో సమీక్షలో సీఎం రేవంత్ రెడ్డి వెల్లడి**

టామ్‌కాంకు కొత్త బాధ్యతలు అప్పగిస్తున్నట్లు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. పాస్‌పోర్టు నుంచి ఉద్యోగం వరకు సేవలు అందజేయాలని సూచించారు. విదేశీ ఉద్యోగాల కోసం టామ్‌కాం, మ్యాన్‌పవర్ కంపెనీలతో ఒప్పందాలు చేసుకున్నట్లు తెలిపారు. యువత ఉపాధి, నైపుణ్యాలపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు. శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో యువత ఉపాధి, నైపుణ్యాలపై శక్తి శాఖ అధికారులతో సీఎం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులకు పలు అంశాలపై కీలక ఆదేశాలు జారీ చేశారు.

విదేశాలకు వెళ్లే కార్మికుల పూర్తి వివరాలను నమోదు చేయాలని సీఎం మార్గనిర్దేశం చేశారు. టామ్‌కాంకు మాజీ ఐఎఫ్ఎస్ అధికారిని సీఈవోగా నియమిస్తామని అన్నారు. డ్రైవింగ్, విదేశీ ఉద్యోగాలకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీలో రీసెర్చ్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. జర్మన్, జపనీస్, కొరియన్ సహా విదేశీ భాషలకు ప్రత్యేక విభాగం ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. బ్లూ కాలర్ ఉద్యోగ శిక్షణార్థులకు స్కాలర్‌షిప్‌లపై అధ్యయనం చేయాలని సీఎం సూచించారు. ఇంజినీరింగ్, ఐటీఐ, పాలిటెక్నిక్ విద్యార్థులకు ఇంటర్న్‌షిప్‌లు ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. ఏటీసీల్లో ఈవీ సర్వీసింగ్, డ్రోన్ టెక్నాలజీ కోర్సులు ప్రవేశపెడతామని చెప్పుకొచ్చారు. నర్సుల గ్లోబల్ డిమాండ్‌కు అనుగుణంగా కొత్త నర్సింగ్ కళాశాలలు ఏర్పాటు చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ సమావేశంలో సంబంధిత శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామితో పాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ టవర్స్‌కు టెండర్ ప్రారంభం

- ఆగస్ట్ చివరలో నిర్మాణాలకు శ్రీకారం
- రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



2లో

## హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను త్వరగా బదిలీ చేయాలి: హైకోర్టు



హైదరాబాద్: హైడ్రా , శాంతా శ్రీరాం కన్‌స్ట్రక్షన్ కంపెనీ కేసులో తెలంగాణ హైకోర్టు ఉత్తర్వులు వెలువడ్డాయి. లోతుకుంట భూముల వ్యవహారంలో ఇటీవల ఉన్నత న్యాయస్థానం విచారణ జరిపింది. కోర్టు ధిక్కరణకు పాల్పడ్డారంటూ హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను తప్పించాలని సీఎస్‌ను హైకోర్టు కోరిన విషయం తెలిసిందే.

2లో

## గిన్నిస్ బుక్‌లో మన 'భోగాపురం' థింసా నృత్యం




13 వేల మంది గిరిజన బాలికలు ఏక కాలంలో ప్రదర్శించిన థింసా నృత్యం గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో నమోదయ్యింది.

?భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం వద్ద జరిగిన ఈ కార్యక్రమాన్ని గిన్నిస్ బుక్ ప్రతినిధులు ప్రత్యక్షంగా వీక్షించి రికార్డు సర్టిఫికెట్‌ను ఏపీ గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యా రాణికి అందించారు. ఉత్తరాంధ్ర సంస్కృతి, సాంప్రదాయాల గొప్పతనాన్ని ప్రపంచానికి చాటి చెప్పేలా ఈ వేడుకను నిర్వహించారు. ఆగస్టు 1న భోగాపురం విమానాశ్రయం ప్రారంభోత్సవానికి విచ్చేయనున్న ప్రధాని నరేంద్ర మోదీ (్రవీ వీశీసఱ)కి ఈ సాంప్రదాయ నృత్యంతో ఘన స్వాగతం పలకనున్నారు.

## బిఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే పెద్ది కన్నుమూత

# చికిత్స పొందుతూ హైదరాబాద్‌లో మృతి

# అభిమాన నాయకుడు మరణంతో విషాదం



**వరంగల్, జూలై 31:** తెలంగాణ ఉద్యమ కెరటం, కేసీఆర్ ప్రధాన అనుచరుడు, నర్సంపేట రైతుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన రైతు బాంధవుడు, ఉమ్మడి వరంగల్ జిల్లాలో తెలంగాణ రాష్ట్ర సాధనలో తనదైన ముద్ర వేసి అందరి మన్ననలు పొందిన ఉద్యమ నేత, నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఇకలేరు.

**రైతు బాంధవుడిగా చిరస్మరణీయ సేవలు**

- దేవాదుల ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలను నర్సంపేటకు తీసుకొచ్చారు
- పాకాల సరస్సును నింపి నియోజకవర్గానికి సాగునీటి వరం అందించారు
- మాధన్నపేట వాగుపై సిద్ధం నిర్మాణం చేపట్టి ప్రతి ఎకరాకు సాగునీరు అందేలా కృషి
- రైతు బాంధవుడిగా ప్రతి ఒక్కరి మనసులో చిరస్థాయిగా నిలిచిన సుదర్శన్ రెడ్డి

"అధికారంలో ఉన్నామా లేదా అనేది కాదు? ప్రజలకు ఏమి చేశామనేదే ముఖ్యం అనే భావనతో పనిచేసిన నాయకుడు"
- పెద్ది సుదర్శన్ రెడ్డి

- ఈ నెల 26న తీవ్రమైన గుండెపోటు రావడంతో హనుమకొండలోని రోహిణి
- ఆసుపత్రిలో చేరిక ప్రాథమిక చికిత్స అనంతరం యశోద
- ఆసుపత్రికి తరలింపు కేటీఆర్, హరీష్ రావు దగ్గరుండి హైదరాబాద్‌కు
- తరలింపు గత ఐదు రోజులుగా చికిత్స పొందుతూ శు క్రవారం ఉదయం 12.51కి కన్నుమూత

"ప్రజల కోసం పనిచేసిన రైతు బాంధవుడు"
(1966 - 31-07-2026)

**ఉద్యమంలో ముందుండి..**

- కాంగ్రెస్ నుంచి టిఆర్ఎస్‌లో చేరి కేసీఆర్ వెంట నడిచిన నిబద్ధత గల నేత
- ఉమ్మడి వరంగల్ జిల్లాలో తెలంగాణ ఉద్యమానికి ఊపిరిగా నిలిచిన మొదటి వరుస నాయకుడు
- వరంగల్ ప్రకాష్‌రెడ్డిపేటలో ప్రపంచ స్థాయి భారీ బహిరంగ సభకు అధ్యక్షత వహించిన నాయకుడు
- ఉమ్మడి వరంగల్ జిల్లాలో టిఆర్ఎస్ నిర్వహించిన అన్ని ప్రధాన సభల బాధ్యతలు చేపట్టిన నేత
- ఎలక్ట్రిసిటీలో జరిగిన టిఆర్ఎస్ భారీ సభ నిర్వహణ కూడా ఆయనదే

పెద్ది అకాల మరణం వరంగల్ జిల్లాలో విషాదాన్ని నింపింది. ఆయన మృతికి ఉమ్మడి వరంగల్‌తో పాటు యావత్ తెలంగాణ ప్రజలు సంతాపం తెలియజేస్తూ తమ నివాళులు అర్పిస్తున్నారు.

2లో

## మీ కుతంత్రాలతో అభివృద్ధిని అడ్డుకోలేరు



- భోగాపురం విమనాశ్రాయం ప్రారంభానికి సిద్ధం
- జగన్‌కు ఎంపి పల్లా శ్రీనివాసరావు హెచ్చరిక

వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు మరోసారి విరుచుకుపడ్డారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ఆంధ్రాకు మణిహారమని గుర్తు పెట్టుకో జగన్ అని అన్నారు. భోగాపురం అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ ఎయిర్‌పోర్టు ప్రారంభోత్సవానికి అన్ని ఏర్పాట్లు పూర్తయినట్లు తెలిపారు. అభివృద్ధిని చూసి జగన్ ఓర్చుకోలేకపోతున్నారని విమర్శించారు. కేవలం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభానికి ఆటంకం కలిగించేందుకే విశాఖకు జగన్ వచ్చారని ఆరోపించారు. కుతంత్రాలతో అభివృద్ధిని ఆపలేరని పల్లా అన్నారు. రానున్న కాలంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టనుందని వెల్లడించారు. గాజువాక నుంచి125, జిల్లా మొత్తం 5000 వేల బస్సుల్లో 5 లక్షల మంది ప్రజలు భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ప్రత్యేకంగా దర్శించుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పిస్తోందన్నారు. భోగాపురం ఎయిర్‌పోర్టును నిర్మించడం వల్ల అంతర్జాతీయంగా వ్యాపారస్థులు ఉత్తరాంధ్రకు రావడం అలాగే పరిశ్రమలు స్థాపించడానికి అవకాశాలు మెండుగా ఉంటాయన్నారు.

2లో

## తానొక ఆప్త మిత్రున్ని, ఉద్యమ సహచరున్ని కోల్పోయా

పెద్ది సుదర్శన్ రెడ్డి మరణం పట్ల కేసీఆర్ సంతాపం

పార్టీ అండగా ఉంటుందని చెప్పిన బీఆర్ఎస్ అధినేత



2లో

## ఉద్యమ సహచరుడిని కోల్పోయా

పెద్ది మృతికి హరీష్ సంతాపసం

ఉద్యమ సహచరుడు, సోదరుడు, మంచి మనసున్న మనిషి పెద్ది సుదర్శన్ రెడ్డి అకాల మరణం తీవ్ర దిగ్భ్యాంతికి,

2లో



## నిబద్దత కలిగిన ఉద్యమనాయకుడు పెద్ది



2లో

జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
RNI NO. TELTEL/2014/61071



# సంపాదకీయం

## సింహాసనం వణికింది!




ప్రపంచాన్ని గడగడలాడిస్తున్న నియంతను ఒక హాస్యాస్పదమైన కేతిగాడిగా చూపించడం ద్వారా నియంతల గురించి ప్రజల్లో పేరుకుపోయిన భయాన్ని తొలగించడానికే తాను 'ది గ్రేట్ డిక్టేటర్' సినిమా తీశానన్నాడు చార్లీ చాప్లిన్. ఢిల్లీలో బొద్దింకలూ అదే పని చేశాయి. నియంతలు కూడా భయపడతారు. దిగివస్తారు. వెనక్కి తగ్గుతారు. అవసరమైతే తమ మంత్రులను కూడా బలి ఇస్తారు.

ఇంతకాలం ఒక నారటివ్‌ను మన చేత నమ్మించారు: భారత ప్రధాని సర్వశక్తిమంతులు, సర్వజ్ఞులు. వారు అనుకున్నదే జరుగుతుంది. ఎంతటివారైనా వారి పాదాక్రాంతం కావాల్సిందే. వారు హిమాలయాలంత ఎత్తులో ఉంటే, దేశంలోని ప్రధాన ప్రతిపక్ష నాయకుడు తూర్పు కనుమల్లోని చిన్న గుట్ట మాత్రమే. ప్రజాస్వామ్యానికి మూడు మూలస్తంభాలైన న్యాయ, శాసన, కార్యనిర్వాహక వ్యవస్థలు, అనధికారికంగా నాలుగో స్తంభంగా భావించే మీడియా-- అన్నీ వారి కనుసన్నల్లోనే కదులుతున్నాయనే భావనను ప్రజల్లోకి నెట్టారు. ఈ భావన ఎంత బలంగా మారిందంటే... ప్రజాస్వామ్యం ఉందా లేదా అన్న ప్రశ్న కంటే, అధికారాన్ని ఎదిరించడం సాధ్యమా కాదా అన్నదే అసలు ప్రశ్నగా మారిపోయింది. షాహీన్ బాగ్ వచ్చింది, వాళ్లను పాకిస్థానీయులన్నారు. రైతులు ఉద్యమించారు, వాళ్లను ఖలిస్థానీయులన్నారు. మహిళా రెజ్లర్లు న్యాయం అడిగితే, వారి మీదే నిందల దాడులు చేశారు. ఈ ఉద్యమాలన్నీ ప్రజాస్వామ్యానికి అవసరమైన ప్రశ్నలనే లేవనెత్తాయి. కానీ వాటికి ఒక పరిమితి ఉంది. కాబట్టి వాటి మీద ఒక నిర్దిష్ట ప్రయోజనాలున్న సామాజికవర్గాల ఉద్యమాలంటూ ముద్ర వేయగలిగారు. ఆ విధంగా ఈ ఉద్యమాలను మిగతా సమాజం నుంచి వేరు చేయడం అధికారానికి సులభమైంది.

కానీ బొద్దింకల ఉద్యమం ఆ వ్యూహాన్ని తలకిందులు చేసింది. ఇది ఒక సామాజిక వర్గం ఉద్యమం కాదు. ఒక మత ఉద్యమం కాదు. కుల ఉద్యమం కాదు. ఇది పిల్లల ఉద్యమంగా మొదలై క్రమంగా తల్లిదండ్రుల ఉద్యమంగా విస్తరించింది. చివరికి, దేశం మొత్తం తన పిల్లల భవిష్యత్తు గురించి ప్రశ్నించే ఉద్యమంగా మారింది.

బొద్దింక అన్న అవమానాన్ని వాళ్లు ఆత్మగౌరవంగా మార్చుకున్నారు. "పిల్లలు ఏం చేస్తారు?" అన్న చిన్నచూపును "పిల్లలు ఏదైనా చేయగలరు" అనే సత్యంగా మార్చారు. అమ్మాయిలు ఢిల్లీ వీధుల్లో నిలబడి గోదీ మీడియాను ప్రశ్నిస్తారని ఎవరూ ఊహించి ఉండరు. "మమ్మల్ని పాకిస్థానీయులంటున్నారు. పాకిస్థాన్ వెళ్లి బిర్యానీలు తిన్నవాళ్లు ఎవరు?" అని వాళ్లు అడిగారు. ఆ ఒక్క ప్రశ్నలోనే ఎన్నో సంవత్సరాల రాజకీయ ప్రచారానికి సమాధానం ఉంది. "మేము నమ్మే దేవుని ఆలయాలను మూసివేశారు. కానీ అల్లా ఇంటినీ, గురుద్వారాలనూ మా కోసం తెరిచి ఉంచారు" అని హిందూ సమూహం చెబుతుందని ఎవరూ ఊహించి ఉండరు. మతాన్ని రాజకీయ ఆయుధంగా ఉపయోగించే వారికి అది చాలా అసౌకర్యకరమైన వ్యాఖ్య.

ప్రజా ఉద్యమానికి నాయకత్వం వహిస్తున్న వ్యక్తి దళితుడా కాదా అని ప్రజలు చూడలేదు. అతను తమ సమస్యను పరిష్కారం దిశగా తీసుకెళుతున్నాడా లేదా? అన్నదే చూశారు. ఇది చిన్న విషయం కాదు.

నీట్ ప్రశ్న పత్రాల లీక్ నుంచి మొదలైన డిమాండ్ మరింత పెద్దదైంది. "కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలి. ప్రభుత్వం ఇంకా బెట్టుచేస్తే, ప్రధానమంత్రి రాజీనామా చేయాలని కూడా అడగగలం" అన్న స్థాయికి ఉద్యమం చేరింది. అదే కీలక మలుపు. గత పన్నెండు సంవత్సరాల్లో ఏ పార్టీ అయినా, ఏ సంఘమైనా, ఏ ఉద్యమమైనా సింహాసనాన్ని ఈ స్థాయిలో భయపెట్టిందా? బహుశా లేదు. ఇప్పుడు సింహాసనం బెదిరింది. ముప్పు తన వైపుకే వస్తున్నప్పుడు, ఒక మంత్రిని వదిలించుకోవడం మంచిదని సింహాసనం భావించింది.

ఢిల్లీలో విద్యార్థినులు ఫైజ్ అహ్మద్ ఫైజ్ గీతాన్ని పాడుతూ తిరిగారు. "కిరీటాలు గాల్లో ఎగురుతాయి. సింహాసనాలు పక్కకు ఒరుగుతాయి". ఆ గీతం తన ప్రభావాన్ని కోల్పోలేదు. ఎందుకంటే చరిత్రలో ఏ సింహాసనమూ శాశ్వతం కాదు. మాయల ఫకీరు ప్రాణం ఎక్కడుందో ప్రజలకు ఇప్పుడు తెలిసిపోయింది. అది ఒక మంత్రిలో లేదు. అది ఒక పార్టీ కార్యాలయంలో లేదు. అది ప్రజల భయంలో ఉంది. ఆ భయం పోయిన రోజు... మాయల ఫకీరు శక్తులన్నింటినీ కోల్పోతాడు. ఈ ఉద్యమం మరో ముఖ్యమైన విషయాన్ని కూడా నిరూపించింది. నాయకుడు అన్నీ తాను కాకూడదు. ప్రజలు ఉద్యమించేలా చేయాలి. ఇది సీట్ల కోసం, పదవుల కోసం, కూటముల కోసం పరస్పరం తగువులాడుకుంటూ రోజురోజుకూ బలహీనపడుతున్న విప క్షాలకు ఒక గుణపాఠం. ప్రజల సమస్యలను ముందుకు పెట్టండి. ప్రజలను వీధుల్లోకి తీసుకురండి. ప్రజలకు నాయకత్వం అప్పజెప్పండి. అదే ప్రజాస్వామ్యం.

ఒక మంత్రిని తప్పించినంత మాత్రాన నీట్ పరీక్షా వ్యవస్థ మారలేదు. కార్పొరేట్ విద్యా సామ్రాజ్యం కూలిపోలేదు. ప్రశ్న పత్రాల లీకేజీలకు శాశ్వత పరిష్కారం రాలేదు. అయినప్పటికీ ఇది ఒక మహత్తరమైన విజయమే! ఎందుకంటే, నిరాశతో నిండిన వాతావరణంలో, అధికారాన్ని ప్రశ్నించడం సాధ్యమేనని ఇది నిరూపించింది.

ఈ విజయం ఒక్కరోజులో రాలేదు. సర్ ప్రక్రియతో ఓ జ్ఞాని దేశంలో బోలెడంత అభాసుపాలయ్యారు. ప్రజా సమస్యల్ని లేవనెత్తేవారిని బొద్దింకలంటూ ఇంకో న్యాయమూర్తి సూర్యకాంతులు వెదజల్లారు. అలా తిట్టు నుంచి బొద్దింకల పార్టీ పుట్టింది. జనం నవ్వారు. "ఇదో పిల్లల వ్యవహారం" అన్నారు. అప్పుడు కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వాళ్ల చేతికి నీట్ ప్రశ్న పత్రాల లీక్ అనే ఆయుధాన్ని అందించారు.

అభిజిత్ దీప్కే దాన్ని వరంగా చూశాడు. కళ్లకు అద్దుకున్నాడు. విద్యార్థుల ఆగ్రహాన్ని ఉద్యమంగా మార్చాడు. ఆ తరువాత లద్దాఖ్ ఉద్యమ నాయకుడు, ప్రజా శాస్త్రవేత్తగా పేరుగాంచిన సోనమ్ వాంగ్‌చుక్ రంగంలోకి వచ్చాడు. ఆయన ఆమరణ నిరాహార దీక్షకు పూనుకోవడంతో విద్యార్థులతో పాటు తల్లిదండ్రులూ జంతర్ మంతర్ వైపు చూడటం మొదలుపెట్టారు. పిల్లల ప్రశ్న తల్లిదండ్రుల ప్రశ్నగా మారింది. తల్లిదండ్రుల ప్రశ్న దేశ ప్రశ్నగా మారింది. మధ్య ఆసియాలో అరబ్ స్ప్రింగ్. శ్రీలంకలో ప్రజా తిరుగుబాటు. నేపాల్‌లో జెన్--జీ. మన దేశంలో కాక్రోచెస్. పేరేదైనా కావచ్చు.

ఎడిటర్ చైతన్య

## మీ కుతంత్రాలతో

# అభివృద్ధిని అడ్డుకోలేరు

మొదటిపేజీ తరువాయి

బెంగళూరు ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్, చెన్నై ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ రావడం వల్ల ఎన్నో పరిశ్రమలు వచ్చాయని పల్లా శ్రీనివాసరావు తెలిపారు. రానున్న కాలంలో ఉత్తరాంధ్ర.. స్వర్ణాంధ్ర బాటలో వెళ్లి మరిన్ని పెట్టుబడులను ఆకర్షించే అవకాశం ఉందన్నారు. ఇకపై ఉద్యోగరీత్యా, వ్యాపారరీత్యా ఉత్తరాంధ్ర నుంచి వలసలు ఆగుతాయని పల్లా శ్రీనివాసరావు పేర్కొన్నారు.

# బొత్స అయినా జగన్‌కి హితవు చెప్పాలి!:

మొదటిపేజీ తరువాయి

"సీదిరి అప్పలరాజు కుమారుడిని కాపాడుకుందామని అనేక తప్పులు చేశారు. నిందితుడిని కాపాడుతూ జగన్ ప్రజలకు ఏం సందేశం ఇస్తున్నారు? ఈ విషయంలో వైకాపా సీనియర్ నేత బొత్స సత్యనారాయణ ఎందుకు మౌనంగా ఉన్నారు? ఆయన అయినా జగన్‌కి హితవు చెప్పాలి. అప్పలరాజుకు పరామర్శ పేరుతో బలప్రదర్శన నిర్వహించారు. మహిళా ఎస్సైపై వైకాపా నేతల దాడి హేయమైన చర్య. జైలు వద్ద జగన్ వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయి. దానయ్య కుటుంబానికి ఆయన క్షమాపణ చెప్పాలి. భోగాపురం విమానాశ్రయాన్ని జగన్ వ్యతిరేకించారు. ఈ అంశంపై మాట్లాడే నైతిక హక్కు ఆయనకు లేదు. మోదీ-చంద్రబాబు సారథ్యంలో ఎయిర్‌పోర్టు సిద్ధమైంది" అని నిమ్మల రామానాయుడు అన్నారు.

## హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను త్వరగా బదిలీ చేయాలి: హైకోర్టు

మొదటిపేజీ తరువాయి

ఈ నేపథ్యంలో దానికి సంబంధించిన ఉత్తర్వులు వెలువడ్డాయి.

హైడ్రా కమిషనర్ కోర్టు ఉత్తర్వులను ఉల్లంఘించారన్నది సుస్పష్టమని హైకోర్టు అందులో పేర్కొంది. వివాదాస్పద ఆస్తిలోకి యంత్రాలు, సిబ్బందితో వెళ్లడం చట్టవిరుద్ధమని తెలిపింది. రంగనాథ్‌ను వీలైనంత త్వరగా బదిలీ చేయాలని.. ఆయన స్థానంలో మరొకరిని నియమించాలని సీఎస్‌కు సూచించింది. టాటా మోహన్‌రావు కేసులో సుప్రీంకోర్టు ఉత్తర్వులను ఈ సందర్భంగా ఉదహరించింది. చట్టపాలన మాత్రమే కొనసాగాలని.. వ్యక్తుల ఆధిపత్యం పెరిగితే ప్రజాస్వామ్యానికి మరణ శాసనం అవుతుందని పేర్కొంది.

# పీఎం కిసాన్ పథకం.. మరో ఐదేళ్లు

మొదటిపేజీ తరువాయి

దేశవ్యాప్తంగా రైతులకు పెట్టుబడి సాయం అందించేందుకు కేంద్రం అమలు చేస్తోన్న పీఎం-కిసాన్ పథకాన్ని మరో ఐదేళ్లు (2030-31 ఆర్థిక సంవత్సరం వరకు) పొడిగిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. ఇందుకోసం రానున్న ఐదేళ్లకు గాను రూ.3.15 లక్షల కోట్లు ఖర్చు అవుతుందని అంచనా వేసింది. ప్రధాని మోదీ అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ సమావేశంలో దీనికి ఆమోదం తెలిపినట్లు కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు.

ఐదేళ్లలో 5000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా 'ప్రధానమంత్రి సూర్య సరోవర్ యోజన'కు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఇందుకోసం రూ.5070 కోట్లు కేటాయించింది. ఖేలో ఇండియాకు రూ.29వేల కోట్లు, సముద్ర మంథణ్ పథకానికి రూ.84వేల కోట్లు, సొరంగాల నిర్మాణం కోసం రూ.9779 కోట్లు కేటాయిస్తూ క్యాబినెట్ నిర్ణయం తీసుకుంది.

# ఇందిరమ్మ టవర్స్‌కు

## టెండర్ ప్రారంభం

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్,జూలై3: ఇందిరమ్మ టవర్స్ నిర్మాణాలకు ఆగస్టు చివరి వారంలో శ్రీకారం చుడతామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. క్యూర్ లో ఇందిరమ్మ టవర్స్ టెండర్ పక్రియ ప్రారంభం చేస్తామన్నారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. తొలి విడతలో 16 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఇళ్ల నిర్మాణం చేపడతామని తెలిపారు. మరో 4 నియోజకవర్గాల్లో స్థలాల గుర్తింపు పూర్తయిందని చెప్పారు. లక్ష ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యమని పునరుద్ఘాటించారు. ఆగస్టు 10వ తేదీ తర్వాత ఈ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకునే అవకాశం లేదన్నారు. ఆధార్‌తో పాటు ఓటర్ ఐడీ, డ్రైవింగ్ లైసెన్స్, బ్యాంక్ పాస్‌బుక్ కూడా చెల్లుబాటు అవుతుందని వివరించారు. ఇల్లు రాకపోతే రూ.10 వేల ఈఎండీ 100 శాతం రీఫండ్ చేస్తామని స్పష్టం చేశారు. యూపిఐ లేదా నెట్ బ్యాంకింగ్ ద్వారా చెల్లిస్తే అదే ఖాతాకు నగదు రీఫండ్ చేస్తామని చెప్పారు. ఒక్కో ఫ్లాట్ మార్కెట్ విలువ రూ.40 లక్షల నుంచి రూ.60 లక్షల వరకు ఉందని వివరించారు. లబ్దిదారుల పేరుపై 20 నుంచి 22 గజాల అన్‌డివైడెడ్ షేర్ ఉచితంగా రిజిస్ట్రేషన్ చేస్తామని తెలిపారు. ఫలక్‌నుమా ప్యాలెస్ సమీపంలోనూ ఇందిరమ్మ టవర్స్ నిర్మాణం చేపడతామని పేర్కొన్నారు. పేదలకు అభివృద్ధి చెందిన ప్రాంతాల్లో గౌరవప్రదమైన నివాసం కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పొంగులేటి తెలిపారు.

# భారీ వర్షాలతో ముంఒదస్తు జాగ్రత్తలు

### గోదావరి వరదలపై జిల్లా యంత్రాంగం అప్రమత్తం

### జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ వెల్లడి

గోదావరి వరదలపై జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉందని కలెక్టర్ మహేష్ కుమార్ తెలిపారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. రాత్రికి ధవళేశ్వరం వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసే అవకాశం ఉందన్నారు. సుమారు 10 లక్షల క్యూసెక్కుల నీటి విడుదల చేయనున్నట్లు తెలిపారు. అలాగే, రేపు సాయంత్రానికి రెండో ప్రమాద హెచ్చరిక జారీ అయ్యే అవకాశం ఉందని చెప్పారు. సుమారు 13 లక్షల క్యూసెక్కుల నీటి విడుదల ఉండొచ్చని అంచనా వేశారు. జిల్లాలోని 19 మండలాలపై వరద ప్రభావం ఉందని కలెక్టర్ వెల్లడించారు. సెంట్రల్ డెల్టా పరిధిలోని 16 - 17 మండలాలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. 32 లంక గ్రామాలు వరద ప్రభావానికి గురయ్యే అవకాశం ఉందని చెప్పారు. బోట్లు, లైఫ్ జాకెట్లు, సహాయక బృందాలు సిద్ధంగా ఉన్నాయని, వరద ప్రభావం నేపథ్యంలో జిల్లా అధికారుల సెలవులను మూడు, నాలుగు రోజుల పాటు రద్దు చేసినట్లు తెలిపారు. నీటిమట్టం అంతకంతకూ పెరుగుతున్నందున గోదావరిలోకి ఎవరూ దిగవద్దని ప్రజలకు కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. పడవ ప్రయాణాలపై తాత్కాలిక ఆంక్షలు విధించామని, ప్రత్యామ్నాయ మార్గాలు వినియోగించాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో జిల్లా కంట్రోల్ రూమ్‌ను సంప్రదించాలని కలెక్టర్ మహేష్ కుమార్ పేర్కొన్నారు.

# నకిలీ ఎరువులు కొని మోసపోవద్దు

### లైసెన్స్ పొందిన డీలర్ల వద్దే కొనండి

### రైతులకు వ్యవసాయ శాఖ హెచ్చరిక

తెలంగాణలోని వివిధ ప్రాంతాల్లోని రైతులు.. నకిలీ ఎరువులు కొనుగోలు చేసి.. ఇబ్బంది పడుతున్నట్లు వ్యవసాయశాఖకు ఫిర్యాదులు అందాయి. ఈ నేపథ్యంలో రాష్ట్ర వ్యవసాయశాఖ వెంటనే అప్రమత్తమైంది. దాంతో రైతులకు కీలక సూచనలు చేసింది. నకిలీ డీఏపీ ఎరువులు కొనుగోలు చేయవద్దని రైతులకు స్పష్టం చేసింది. లైసెన్స్ పొందిన డీలర్ల వద్ద మాత్రమే ఎరువులు కొనాలని సూచించింది. ఎరువులు కొనుగోలు చేసిన తర్వాత.. బిల్లు తప్పనిసరిగా తీసుకుని భద్రపరచుకోవాలని విజ్ఞప్తి చేసింది. తక్కువ ధర పేరుతో ఎరువులు కొని మోసపోవద్దని రైతులకు తెలంగాణ వ్యవసాయ శాఖ వివరించింది. రహదారి పక్కన, లారీల్లో విక్రయించే ఎరువులు కొనవద్దని రైతులకు విజ్ఞప్తి చేసింది. అలాగే ఎరువుల సంచిపై తయారీ, గడవు తేదీలతోపాటు ఎంఆర్‌పీ వివరాలు తప్పనిసరిగా పరిశీలించాలని రైతులను కోరింది. అనుమానాస్పద ఎరువుల బస్తాలను గుర్తిస్తే.. వెంటనే అధికారులకు ఫిర్యాదు చేయాలని రైతులకు సూచించింది. తక్కువ ధర పేరుతో మోసాలకు గురికావద్దని రైతులను హెచ్చరించింది. జిల్లాల్లో టాస్క్‌ఫోర్స్ తనిఖీలను వ్యవసాయ శాఖ ముమ్మరం చేసింది.

నకిలీ ఎరువుల తయారీ, విక్రయాలపై కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు వివరించింది. అప్రమత్తతే రైతుల పెట్టుబడికి రక్షణ అని స్పష్టం చేసింది. ఈ మేరకు వ్యవసాయ శాఖ

## బిఆర్‌ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే పెద్ది కన్నుమూత

మొదటిపేజీ తరువాయి

### చికిత్స పొందుతూ హైదరాబాద్‌లో మృతి

### అభిమాన నాయకుడు మరణంతో విషాదం

వరంగల్,జూలై31: తెలంగాణ ఉద్యమ కెరటం, కేసీఆర్ ప్రధాన అనుచరుడు, నర్సంపేట రైతుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన రైతు బాంధవుడు, ఉమ్మడి వరంగల్ జిల్లాలో తెలంగాణ రాష్ట్ర సాధనలో తనదైన ముద్ర వేసి అందరి మన్ననలు పొందిన ఉద్యమ నేత, నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఇకలేరు. ఈ వార్తను నర్సంపేట ప్రజలే కాదు, ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజలు సైతం జీర్ణించుకోలేకపోతున్నారు. ఈ నెల 26న తీవ్రమైన గుండెపోటు రావడంతో వెంటనే హనుమకొండలోని రోహిణి ఆసుపత్రిలో ప్రాథమిక చికిత్స అందించి, మెరుగైన వైద్యం కోసం సికింద్రాబాద్ యశోద ఆసుపత్రికి తరలించారు. బీఆర్‌ఎస్ రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్, మరో మాజీ మంత్రి హరీశ్ రావు దగ్గరుండి హైదరాబాద్‌కు తరలించారు. గత ఐదు రోజులుగా చికిత్స పొందుతూ శుక్రవారం తెల్లవారుజామున ఉదయం 12 గంటల 51 నిమిషాలకు కన్నుమూశారు. తమ అభిమాన నాయకుడు, ఉద్యమ సారథి పెద్ది సుదర్శన్ రెడ్డి ఇకలేరనే విషయాన్ని నర్సంపేటతో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజలు నమ్మలేకపోతున్నారు. పెద్ది అకాల మరణం వరంగల్ జిల్లాలో విషాదాన్ని నింపింది. ఆయన మృతికి ఉమ్మడి వరంగల్‌తో పాటు యావత్ తెలంగాణ రాష్ట్ర ప్రజలంతా తమ నివాళులు అర్పిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ తరఫున ఉమ్మడి వరంగల్ జిల్లాలోని నల్లబెల్లి మండలం నుంచి జడ్పీటీసీగా గెలుపొందిన పెద్ది సుదర్శన్ రెడ్డి, కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) టీఆర్‌ఎస్ పార్టీ ఏర్పాటు చేసిన తర్వాత కాంగ్రెస్‌కు రాజీనామా చేసి టీఆర్‌ఎస్‌లో చేరారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఉద్యమ నేత కేసీఆర్ వెంటే నడిచారు. తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసిన నాయకుల్లో ఉమ్మడి వరంగల్ జిల్లాలో పెద్ది సుదర్శన్ రెడ్డి మొదటి వరుసలో నిలిచారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలంగాణ సాధన కోసం ప్రపంచ స్థాయిలో రికార్డు సృష్టించిన భారీ బహిరంగ సభను వరంగల్‌లోని ప్రకాశ్‌రెడ్డిపేటలో పెద్ది సుదర్శన్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఆ రోజు నుంచి ఈ రోజు వరకు ఉమ్మడి వరంగల్ జిల్లాలో బీఆర్‌ఎస్ పార్టీ నిర్వహించిన ప్రధాన సభల బాధ్యతలను ఉద్యమ నేత కేసీఆర్ పెద్ది సుదర్శన్ రెడ్డికే అప్పగించేవారు. ఏల్కతుర్తిలో జరిగిన టీఆర్‌ఎస్ భారీ సభ కూడా ఆయన నిర్వహణలోనే జరిగింది.

అధికారంలో ఉన్నామా లేదా అనేది కాదు? ప్రజలకు ఏమి చేశామనేదే ముఖ్యం అనే భావనతో పనిచేసిన నాయకుడు పెద్ది సుదర్శన్ రెడ్డి. 2014లో నర్సంపేట నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయినప్పటికీ, అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్, నీటిపారుదల శాఖ మంత్రి హరీశ్ రావు సహకారంతో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని నర్సంపేట నియోజకవర్గానికి దేవాదుల ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలను తీసుకొచ్చి, పాకాల సరస్సును నింపి నర్సంపేట ప్రజల గుండెల్లో రైతు బాంధవుడిగా చిరస్మరణీయమైన ముద్ర వేశారు. మాదన్నపేట వాగుపై సిద్దాం నిర్మించి, నర్సంపేట నియోజకవర్గంలోని ప్రతి ఎకరాకు సాగునీరు అందేలా కృషి చేశారు. రైతు బాంధవుడిగా సుదర్శన్ రెడ్డి పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరి మనసులో చెరగని ముద్ర వేశారు.

# తానొక ఆప్త మిత్రున్ని, ఉద్యమ సహచరున్ని కోల్పోయా

మొదటిపేజీ తరువాయి

పెద్ది మృతితో తానొక ఆప్త మిత్రున్ని ఉద్యమ సహచరున్ని కోల్పోయానని బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆవేదన వ్యక్తం చేసారు. కుటుంబ సభ్యులకు పార్టీ కార్యకర్తలకు పెద్ది అభిమానులకు ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. పెద్ది కుటుంబానికి పార్టీ అండగా ఉంటుంది... కార్యకర్తలు ధైర్యంగా ఉండాలని కేసీఆర్ అన్నారు. తెలంగాణ ఉద్యమకారుడు నర్సంపేట మాజీ ఎమ్మెల్యే బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత పెద్ది సుదర్శన్ రెడ్డి మరణం పట్ల పార్టీ అధినేత కేసీఆర్ తీవ్ర దిగ్భ్రాంతితో తన సంతాపాన్ని ప్రకటించారు. ఉద్యమ సహచరున్ని, ఆప్త మిత్రున్ని కోల్పోయానని ఆవేదన వ్యక్తం చేస్తూ పెద్ది మరణం పట్ల కేసీఆర్ తీవ్ర విచారాన్ని వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సాగిన మలిదశ పోరాటంలో, వరంగల్లు జిల్లా ఉద్యమంలో, తనతోపాటు కలిసి నడిచిన జ్ఞాపకాలను కేసీఆర్ ఈ సందర్భంగా స్మరించుకున్నారు. పెద్దిని బతికించుకోవడానికి పార్టీ చేసిన విశ్వప్రయత్నాలూ, డాక్టర్లు చేసిన కృషి విఫలం కావడం పట్ల కేసీఆర్ మనోవేదనను వ్యక్తం చేశారు. తెలంగాణనే శ్వాసగా, నీతి నిజాయితీతో ప్రజాజీవనం కొనసాగిస్తూ సాగించిన రాజకీయ ప్రస్థానం ఆదర్శప్రాయమన్నారు. పోరాటాల ఖిల్లా ఉమ్మడి వరంగల్ జిల్లాలోని నర్సంపేట గడ్డపై బీఆర్ఎస్ గులాబీ జెండాను ఎగురవేసి, మొక్కవోని ధైర్యంతో ఉద్యమించిన ధీరుడు సుదర్శన్ రెడ్డి అని కేసీఆర్ గారు కొనియాడారు. ఉద్యమకాలం నుంచి చివరిశ్వాస వరకూ గులాబీ జెండా నీడలో, పార్టీ అడుగుజాడల్లో నడిచిన పెద్ది, అటు పోరాటంలోనూ, ఇటు నియోజకవర్గ అభివృద్ధి లోనూ తనకంటూ చెరగని ముద్ర వేసుకున్నాడని తెలిపారు. పార్టీ పట్ల అత్యంత విధేయతతో పనిచేసిన పెద్ది సుదర్శన్ రెడ్డి మరణం పార్టీకి తీరని లోటని కేసీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసు ఒత్తిళ్లు, నాన్-బెయిలబుల్ కేసులు, జైలు నిర్బంధాలకు కూడా లొంగని పెద్ది సుదర్శన్ రెడ్డి ఉద్యమ పటిమ, ధైర్య సాహసాలు, స్ఫూర్తి, ఆయన చేసిన సేవలు నియోజకవర్గ కార్యకర్తలు ప్రజల హృదయాల్లో చెరగని ముద్రవేసుకుంటాయని అన్నారు. పెద్దిని కోల్పోయి శోక తప్త హృదయులై ఉన్న భార్యాపిల్లలకు పార్టీ అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. నియోజకవర్గ పార్టీ కార్యకర్తలు ఈ కష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని అధినేత సూచించారు. పెద్ది సుదర్శన్ రెడ్డి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తూ, పెద్ది కుటుంబ సభ్యులకు, నియోజకవర్గ కార్యకర్తలు అభిమానులకు, కేసీఆర్ గారు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# ఉద్యమ సహచరుడిని కోల్పోయా

### పెద్ది మృతికి హరీష్ సంతాపసం

మొదటిపేజీ తరువాయి

విషాదానికి గురిచేసిందని బీఆర్ఎస్ పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు తెలిపారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సమయంలో మృత్యువును జయించి తిరిగి వస్తారనే ఆశతో మనమంతా ఎదురుచూశాం. కానీ, ఆయన ఇక మన మధ్య లేరన్న వార్తను జీర్ణించుకోవడం ఎంతో కష్టంగా ఉందని అన్నారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని జీవితాంతం నిలబెట్టిన పోరాట యోధుడిగా, ప్రజల కోసం నిరంతరం కృషి చేసిన నాయకుడిగా, పార్టీ కోసం అంకితభావంతో పనిచేసిన సోదరుడిగా పెద్ది సుదర్శన్ అన్న ఎప్పటికీ మన హృదయాల్లో నిలిచిపోతారని హరీశ్‌రావు అన్నారు. ఆయన మన మధ్య లేకపోవడం బీఆర్ఎస్ పార్టీకి, తెలంగాణ సమాజానికి తీరని లోటు అని వ్యాఖ్యానించారు. వ్యక్తిగతంగా నాకు ఒక ఉద్యమ సహచరుడిని, ఆత్మీయ సోదరుడిని కోల్పోయిన బాధ ఇది అని అన్నారు. పెద్ది సుదర్శన్ అన్న పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ? వారి కుటుంబ సభ్యులకు, బంధుమిత్రులకు, అభిమానులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానని హరీశ్‌రావు తెలిపారు. ఈ విషాదాన్ని తట్టుకునే శక్తిని వారి కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు ప్రసాదించాలని కోరారు. పెద్ది అన్నకు జోహార్లు తెలిపారు.

# నిబద్ధత కలిగిన ఉద్యమనాయకుడు పెద్ది

మొదటిపేజీ తరువాయి

తెలంగాణ ఉద్యమ సహచరుడు, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మరణం పట్ల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంతాపం తెలిపారు. నిబద్ధత కలిగిన ఉద్యమ నాయకుడు పెద్ది సుదర్శన్ రెడ్డి మరణం తనను తీవ్ర దిగ్భ్రాం÷-రతికి, విషాదానికి గురిచేసిందని తెలిపారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సమయంలో ఆయన కోలుకుని తిరిగి ప్రజల మధ్యకు వస్తారనే ఆశతో ఎదురుచూశాం.. కానీ, ఆయన ఇక మన మధ్య లేరన్న వార్త ఎంతో బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమంలో పెద్ది సుదర్శన్ రెడ్డి పోషించిన పాత్ర చిరస్మరణీయమని కేటీఆర్ అన్నారు. ఉద్యమ ఆశయాలను జీవితాంతం నమ్మి, ప్రజల పక్షాన నిలబడి, పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేసిన నాయకుడిగా పెద్ది సుదర్శన్ రెడ్డి ఎప్పటికీ గుర్తుండిపోతారని తెలిపారు. పెద్ది సుదర్శన్ రెడ్డి మరణం భారత రాష్ట్ర సమితి పార్టీకి మాత్రమే కాదు, తెలంగాణ సమాజానికి కూడా తీరని లోటు అని అభిప్రాయపడ్డారు. ఆయన చూపిన నిబద్ధత, సేవా తపన, ఉద్యమ స్ఫూర్తి పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని కొనియాడారు. పెద్ది సుదర్శన్ రెడ్డి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని కేటీఆర్ ప్రార్థించారు. వారి కుటుంబ సభ్యులకు అభిమానులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని ఆ కుటుంబానికి ప్రసాదించాలని ఆ భగవంతుడిని వేడుకున్నారు.

# అంతర్రాష్ట్ర ఇళ్ల దొంగతో పాటు ఇద్దరు వాహన చోరుల అరెస్ట్ - లక్షల విలువైన సొత్తు, వాహనాలు స్వాధీనం

**హైదరాబాద్ జూలై 31 జన తెలంగాణ**

ఆదిభట్ల పోలీస్ స్టేషన్ క్రైమ్ విభాగం పోలీసులు సమర్థవంతంగా వ్యూహాత్మక ఆపరేషన్ నిర్వహించి పలు ఆస్తి నేరాలకు పాల్పడుతున్న ముఠాల గుట్టురట్టు చేశారు. ఒక అంతర్రాష్ట్ర ఇళ్ల దొంగతో పాటు, క్రమం తప్పకుండా ద్విచక్ర వాహనాల చోరీలకు పాల్పడుతున్న ఇద్దరు వాహన చోరులను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ ఆపరేషన్ల వివరాలు, నిందితుల నేరాల శైలి (వీశీఎబం రాజూవత్షుఅఎఅ) మరియు స్వాధీనం చేసుకున్న సొత్తు వివరాలను ఆదిభట్ల డివిజన్ ఏసీపీ శ్రీ ప్రదీప్ కుమార్ రెడ్డి విలేకరుల సమావేశంలో వెల్లడించారు.

భాగం-1: అంతర్రాష్ట్ర ఇళ్ల దొంగ అరెస్ట్ (07 కేసులు ఛేదన)

నిందితుడి వివరాలు:

ముకేష్ చౌదరి (35), తండ్రి: దాగులారామ్ చౌదరి, కులం: మార్వాడీ (చౌదరి), వృత్తి: జొమాటో డెలివరీ బాయ్, నివాసం: సాయి రామ్ బాయ్స్ హాస్టల్, కెపిహెచ్‌బి, హైదరాబాద్ (స్వస్థలం: జుజావర్, పాలి జిల్లా, రాజస్థాన్ రాష్ట్రం).

కేసు వివరాలు థ నేర నేపథ్యం:

విశ్వసనీయ సమాచారం మేరకు ఆదిభట్ల క్రైమ్ సిబ్బంది తుర్కయాంజల్ పరిధిలోని మన్నెగూడ వద్ద ప్రసిద్ధ ఇళ్ల దొంగ ముకేష్ చౌదరిని అదుపులోకి తీసుకున్నారు. రాజస్థాన్‌కు చెందిన ఈ నిందితుడు గతంలో యాప్రాల్ పరిధిలో హార్డ్‌వేర్ షాపు నిర్వహించేవాడు. దురలవాట్ల వల్ల భారీగా నష్టాలు రావడంతో 2024 నుండి పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో వరుస నేరాలకు పాల్పడుతూ నేర చరిత్ర కలిగి ఉన్నాడు. గతంలో ఇతనిపై పీడీ (ఔణ) యాక్ట్ కూడా ప్రయోగించారు.

నమోదైన కేసు: ఆదిభట్ల పీఎస్ క్రైమ్ నం. 607/2026, సెక్షన్లు 331(4), 305 దీచీూ (పి. జోసెఫ్ తంబి ఇచ్చిన ఫిర్యాదు మేరకు).

ఒప్పుకున్న కేసులు (మొత్తం 07): ఆదిభట్ల పీఎస్ (02), హయత్‌నగర్ పీఎస్ (04), కుషాయిగూడ పీఎస్ (01).

స్వాధీనం చేసుకున్న సొత్తు (విలువ రూ. 6,50,000/-): 3 తులాల బంగారు ఆభరణాలు, 30 తులాల వెండి ఆభరణాలు, 1 సెల్ ఫోన్ మరియు 1 గ్లామర్ మోటార్ సైకిల్.

పాత నేర చరిత్ర: నిందితుడు గతంలో 17 కేసుల్లో భాగస్వామిగా ఉన్నాడు 05 పోలీస్ స్టేషన్ల నుండి రిమాండ్‌కు వెళ్లాడు.

భాగం-2: ఇద్దరు వాహన చోరుల అరెస్ట్ (05 ద్విచక్ర వాహనాలు స్వాధీనం)

హైదరాబాద్ డీఐ, సీసీఎస్ క్రైమ్ టీమ్‌తో కలిసి ఆదిభట్ల పోలీసులు నిర్వహించిన సంయుక్త ఆపరేషన్‌లో వేర్వేరు పోలీస్ స్టేషన్ల పరిధిలో వాహనాల చోరీలకు పాల్పడుతున్న ఇద్దరు వాహన చోరులను అరెస్ట్ చేశారు.

అరెస్ట్ అయిన నిందితులు:

1.సయ్యద్ కాసిమ్ హుస్సేన్ (18), నివాసం: దబీర్‌పురా, హైదరాబాద్ (మీర్‌చౌక్ పీఎస్ క్రైమ్ నం. 150/2026 లో పరారీలో ఉన్న నిందితుడు). ఇతను గతంలో హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో 05 కేసుల్లో నిందితుడు.

2.మహమ్మద్ కరీమ్ (19), నివాసం: బండ్లగూడ, హైదరాబాద్. (గమనిక: ఈ కేసులో దబీర్‌పురాకు చెందిన షేక్ సల్మాన్ అనే మరొక నిందితుడు పరారీలో ఉన్నాడు).

స్వాధీనం చేసుకున్న ద్విచక్ర వాహనాలు (05):

1.హోండా యాక్టివా (౧+07దీజు3767) --- ఆదిభట్ల పీఎస్ క్రైమ్ నం. 536/2026

2.హోండా డియో (ఖూ36జుఖీ2260) --- చందానగర్ పీఎస్ క్రైమ్ నం. 810/2026

3.హోండా యాక్టివా (౧+08ూజు4665) --- ఘట్‌కేసర్ పీఎస్ క్రైమ్ నం. 346/2026

4.పల్సర్ చీూ (౧+30ూ3922) --- చౌటుప్పల్ పీఎస్ క్రైమ్ నం. 433/2026

5.హోండా డియో (ూ02ూ5617) --- జీడిమెట్ల పీఎస్ క్రైమ్ నం. 431/2026

పర్యవేక్షణ ప్రశంసలు:

ఈ విజయవంతమైన ఆపరేషన్ క్రైమ్స్ అదనపు సీపీ శ్రీనివాస్, ఐపీఎస్, శంషాబాద్ జోన్ డీసీపీ బి. రాజేష్ ల పర్యవేక్షణలో, ఆదిభట్ల ఏసీపీ ప్రదీప్ కుమార్ రెడ్డి, ఆదిభట్ల ఎస్‌హెచ్‌ఓ వా. రమేష్, ఆదిభట్ల డిఎస్సై చీ. నోయెల్ రాజ్ మరియు ఆదిభట్ల క్రైమ్ టీమ్ సిబ్బంది (ఎల్. రవికుమార్, ఆర్. కిరణ్ రెడ్డి, యెల్లయ్య, ఉపేందర్ రెడ్డి, సందీప్, శివచంద్ర, కె. సంతోష్ కుమార్, ఎం.డి. సంతోష్ కుమార్, సిహెచ్. భరత్ కుమార్ గౌడ్) జోనల్ సీసీఎస్ క్రైమ్ టీమ్ భాగస్వామ్యంతో పూర్తయింది. చాకచక్యంగా వ్యవహరించి సొత్తును రికవరీ చేసిన అధికారులను, సిబ్బందిని శంషాబాద్ డీసీపీ ప్రత్యేకంగా అభినందించారు.

ప్రజలకు సూచనలు (ూబఎశ్రీఅఒూఎజఅంశీఎ):

1.ఇళ్లకు నాణ్యమైన బర్గ్లర్ అలారాలు, సీసీటీవీ కెమెరాలు, మల్టీ-లీవర్ లాకింగ్ సిస్టమ్స్ మరియు వాహనాలకు యాంటీ-థెఫ్ట్ జీపీఎస్ ట్రాకర్లను ఏర్పాటు చేసుకోవాలి.

2. ఊళ్లకు లేదా బయటకు వెళ్లే సమయంలో ఇంట్లో ఎక్కువ మొత్తంలో నగదు, బంగారు/వెండి ఆభరణాలను ఉంచవద్దు. వాహనాలను వెలుతురు ఉన్న సురక్షితమైన పార్కింగ్ ప్రదేశాలలో మాత్రమే పార్క్ చేయాలి.

3. ఇళ్లకు తాళాలు వేసి ఎక్కువ రోజులు బయటకు వెళ్లేటప్పుడు స్థానిక పోలీస్ స్టేషన్‌లో గానీ, నమ్మకమైన పొరుగువారికి గానీ సమాచారం అందించాలి. దీనివల్ల గస్తీ పెంచడానికి వీలవుతుంది.

4. పరిసరాల్లో అనుమానాస్పద వ్యక్తులు లేదా అపరిచితుల సంచారం కనిపిస్తే వెంటనే 112 నంబర్‌కు డయల్ చేసి పోలీస్ కంట్రోల్ రూమ్‌కు సమాచారం అందించాలి.

# ఇంటెలిజెన్స్ ఢ సెక్యూరిటీ వింగ్ అడిషనల్ ఎస్పీ ప్రకాష్‌రావు పదవీ విరమణ



**హైదరాబాద్, జూలై 31: జన తెలంగాణ**

ఇంటెలిజెన్స్ సెక్యూరిటీ వింగ్ (ఐఎస్‌డబ్ల్యూ)లో విశిష్ట సేవలందించిన అడిషనల్ ఎస్పీ ఎం.జి.ఎస్. ప్రకాష్‌రావు పదవీ విరమణ సందర్భంగా శుక్రవారం ఘనంగా వీడ్కోలు సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐఎస్‌డబ్ల్యూ అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని ఆయన సేవలను స్మరించుకుంటూ ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా ఓఎస్‌డీ వి.బి. కమలాసన్‌రెడ్డి మాట్లాడుతూ.. ఉద్యోగ విరమణ సహజమైన ప్రక్రియే అయినప్పటికీ, ప్రకాష్‌రావు శాఖకు అందించిన సేవలు, అనుభవం చిరస్మరణీయమని అన్నారు. విధి పట్ల ఆయన చూపిన అంకితభావం అందరికీ ఆదర్శంగా నిలిచిందని కొనియాడారు.

అడ్మిన్ ఎస్పీ జి. చక్రవర్తి మాట్లాడుతూ.. విధి నిర్వహణలో ప్రకాష్‌రావు ఎల్లప్పుడూ చురుకుదనంతో వ్యవహరించేవారని, కిందిస్థాయి అధికారులకు మార్గనిర్దేశం చేస్తూ సమర్థ నాయకుడిగా గుర్తింపు పొందారని పేర్కొన్నారు.

డిప్లాయ్‌మెంట్ ఎస్పీ మాట్లాడుతూ.. ప్రకాష్‌రావుతో తనకున్న అనుబంధం ఎంతో ప్రత్యేకమైందన్నారు. సమయపాలనలో ఆయనకు ఆయనే సాటి అని, ఆయనను చూసి సమయం చెప్పవచ్చనిపించేంత క్రమశిక్షణ కలిగిన అధికారి అని ప్రశంసించారు.

సన్మాన గ్రహీత ప్రకాష్‌రావు మాట్లాడుతూ.. పోలీసు శాఖలో సేవ చేయడం తనకు గౌరవంగా, పవిత్రమైన బాధ్యతగా భావించానన్నారు. రాజ్యాంగబద్ధంగా ఎన్నుకోబడిన ప్రముఖుల భద్రతను పరిరక్షించడం అంటే రాష్ట్ర వ్యవస్థను రక్షించినట్లేనని పేర్కొన్నారు. బాధ్యతాయుతమైన విధుల్లో ఉన్న ప్రతి పోలీసు అధికారి తన విధులపై పూర్తి అవగాహన కలిగి ఉంటేనే సమర్థవంతంగా సేవలందించగలడని తన అనుభవాలను పంచుకున్నారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీలు, డీఎస్పీలు, ఆర్ఐలు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొని ప్రకాష్‌రావుతో తమ అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఆయన పదవీ విరమణ అనంతర జీవితం ఆయురారోగ్యాలు, ఆనందాలతో సాగాలని ఆకాంక్షించారు. అనంతరం ఆర్ఐ (అడ్మిన్) కార్యక్రమాన్ని సమన్వయం చేసి, పాల్గొన్న అందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తూ సమావేశాన్ని ముగించారు.

# వ్యవస్థలో మార్పుకోసం ప్రయత్నం చేస్తే బాగుంటుంది.

**హైదరాబాద్ జూలై 31 జన తెలంగాణ**

తెలంగాణ ముఖ్యమంత్రి, స్వయంగా పాఠశాల విద్య, ఉన్నతవిద్య, సాంకేతిక విద్య శాఖ బాధ్యతలు చూస్తున్న రేవంత్ రెడ్డి.. ఇంజనీరింగ్ విద్యార్థులను 'క్రిమినల్ వేస్ట్' అని ప్రస్తావించడం.. ఆయన బాధ్యతారాహిత్యానికి నిదర్శనం.

సీఎం వంటి బాధ్యతాయుతమైన స్థానంలో ఉన్న వ్యక్తి.. ఒక సమస్యపై ఆరోగ్యకరమైన, నిర్మాణాత్మకమైన చర్చను ప్రారంభించి.. వ్యవస్థలో మార్పుకోసం ప్రయత్నం చేస్తే బాగుంటుంది. కానీ, విద్యార్థులపై 'క్రిమినల్ వేస్ట్' అనే పదాలను వాడటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను. హార్వర్డ్ యూనివర్సిటీలో వీకెండ్ క్లాసులో నేర్చుకున్న రెండు పదాలను ఇక్కడికొచ్చి వాడేద్దామనే ప్రయత్నంలో 'జెన్-జీ'ని అవమానిస్తున్నాననే విషయం కూడా ముఖ్యమంత్రి మర్చిపోయినట్లున్నారు.

అసలు, రెండున్నరేళ్లుగా ముఖ్యమంత్రిగా, విద్యామంత్రిగా ఉన్న వ్యక్తి ఈ రంగంలో మార్పులకోసం ఏం చేశాడో చెప్పాల్సింది పోయి.. తెలిసీ, తెలియని పదాలను వాడి తానేదో మేధావినని నిరూపించుకునే ప్రయత్నం చేయడం దురదృష్టకరం. అయినా రెండున్నరేళ్ల తర్వాత హఠాత్తుగా సీఎం నిద్రనుంచి మేల్కొని.. ఇంజనీరింగ్ విద్యా ప్రమాణాల గురించి ఎందుకు మాట్లాడాల్సి వచ్చిందో చెప్పగలరా?

విద్యార్థులు ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించమని అడుగుతున్నారనే అక్కసుతో ఇంజనీరింగ్ విద్యార్థులను క్రిమినల్స్‌తో పోల్చడం సిగ్గుచేటు. ప్రభుత్వం రూ.10,000 కోట్ల ఫీజు బకాయిలు చెల్లించాల్సి ఉండగా, అందులో రూ.5,000 కోట్లకు పైగా కేవలం ఇంజనీరింగ్ విద్యార్థులకే చెల్లించాల్సి ఉంది. ఈ బకాయిలు చెల్లించాలనే విద్యార్థుల డిమాండ్‌ను తట్టుకోలేక, ఫ్రస్ట్రేషన్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వారిని క్రిమినల్స్‌గా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారు. గతంలో కూడా ఇంజనీరింగ్ కాలేజీలు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేస్తే... 'తమాషాలు చేస్తే తాట తీస్తాం' అంటూ ముఖ్యమంత్రి స్థాయిని మరచి ఇష్టారీతిన మాట్లాడారు. కాలేజీలు ఫీజు బకాయిలు అడిగితే విజిలెన్స్ విచారణల పేరుతో విద్యాసంస్థల మీద దాడులు చేయించారు. ఎన్నికల సమయంలో తెలంగాణ విద్యాబడ్జెట్ 15% గా చేస్తామన్న హామీని అటకెక్కించిన.. ముఖ్యమంత్రి 'గురివింద గింజ' ఆలోచనతో రాష్ట్ర విద్యావ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నారనేది సుస్పష్టంగా కనబడుతోంది.

ఓవైపు రాజకీయ అవసరాలకోసం 'జెన్-జీ'ల ఆకాంక్షలకు తామే ఠేకేదార్ అని ప్రకటనలు ఇస్తూనే.. మరోవైపు, అదే 'జెన్-జీ'లను క్రిమినల్స్ గా పోల్చిన రేవంత్ రెడ్డి విజ్ఞతను తెలంగాణ సమాజం ప్రశ్నిస్తోంది.

ఇది రేవంత్ రెడ్డి వరకే పరిమితం కాలేదు. 2015లో నాటి సీఎం కేసీఆర్ కూడా.. మన ఇంజనీరింగ్ విద్యార్థుల స్టాండర్డ్స్ సరిగా లేవని.. తనతో ఎవరో చెప్పారని, ఈ మాటతో తనకు సిగ్గుపోయినంత పనైందని.. అసెంబ్లీ వేదికగా చెప్పారు. మన ఇంజనీరింగ్ విద్యార్థులవి.. వానాకాలం చదువులని విమర్శించారు. ఈ ప్రకటన చేసిన తర్వాత 9 ఏళ్లు అధికారంలో ఉన్నా.. తనను ఆవేదనకు గురిచేసిన అంశంలో మార్పులకోసం మాత్రం కేసీఆర్ ఏమాత్రం ప్రయత్నించలేదు.

కేసీఆర్ 10 ఏళ్లు, రేవంత్ రెడ్డి రెండున్నరేళ్లు.. అంటే దాదాపు 12 ఏళ్లయినా.. తెలంగాణలో విద్యావ్యవస్థ 'ఎక్కడవేసిన గొంగళి అక్కడే అన్నట్లు' తయారైందంటే.. ముఖ్యమంత్రులు ఎంత గొప్పగా పనిచేశారో తెలంగాణ సమాజం అర్థం చేసుకోవాలి.

నిజానికి హైదరాబాద్ ఐటీ కేంద్రంగా ప్రపంచ ఖ్యాతిని పొందడంలో.. ఇక్కడి ఇంజనీరింగ్ విద్యార్థుల కృషిలేదా? ఇక్కడ ఇంజనీరింగ్ చేసిన విద్యార్థులు అంతర్జాతీయ ఐటీ, నిర్మాణ, మెకానికల్ కంపెనీల్లో ఉన్నతస్థానాల్లో ఉండటం వాస్తవం కాదా? తెలంగాణ యువ ఇంజనీర్లు.. 'క్రిమినల్ వేస్ట్' కాదు.. వాళ్లు ఇన్నొవేటర్స్ గా, ఆంట్రప్రెన్యూర్స్ గా, రీసర్చర్లుగా.. నేషనల్ బిల్డర్లుగా తమ సత్తా చాటుకుంటున్నారు.

అలాంటి యువతను, ఇంజనీరింగ్ విద్యార్థులను.. తెలంగాణ రాష్ట్రపు తొలి, రెండో ముఖ్యమంత్రులు.. తక్కువచేసి చూపించే ప్రయత్నం చేశారు. కచ్చితంగా, ఇంజనీరింగ్ విద్యను మరింత నాణ్యతతో తీర్చిదిద్దాల్సిన అవసరం ఉంది. ఇందుకోసం ప్రభుత్వం, ప్రయివేటు విద్యాసంస్థలు కలిసి.. విద్యావ్యవస్థను, పరిశ్రమలతో అనుసంధానం చేసి.. ప్రాక్టికల్ నాలెడ్జ్ పెంపొందించడంలో చొరవతీసుకోవాలి. కానీ, ఇలా 'క్రిమినల్ వేస్ట్', 'వానాకాలం చదువులు', 'సిగ్గనిపించింది' అనే పదాలను వాడేముందు కాస్త ఆలోచన చేయాలి. 'జెన్-జీ' ఆకాంక్షలకు వ్యతిరేకంగా వ్యవహరించొద్దని సూచిస్తున్నాను.

---

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే బహిరంగ క్షమాపణ చెప్పాలి:

**తెలంగాణ ఇంజనీరింగ్ విద్యార్థులను "క్రిమినల్స్", "వేస్ట్" అని అవమానించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే బహిరంగ క్షమాపణ చెప్పాలి: బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు**

**హైదరాబాద్ జూలై 31 జన తెలంగాణ**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంజినీరింగ్ కళాశాలల విద్యార్థులను "క్రిమినల్స్", "వేస్ట్" అని సంబోధిస్తూ చేసిన వ్యాఖ్యలను భారతీయ జనతా పార్టీ తీవ్రంగా ఖండిస్తోంది. బాధ్యతాయుతమైన ముఖ్యమంత్రి పదవిలో ఉన్న రేవంత్ రెడ్డి వారిని ఈ విధంగా సంబోధించడం విద్యార్థులను, వారి కష్టాన్ని తీవ్రంగా అవమానించడమే అవుతుంది.

గతంలో కూడా రేవంత్ రెడ్డి ఫీజుల రీయింబర్స్‌మెంట్ విషయమై మాట్లాడుతూ, "మేమెందుకు ఫీజులు ఇవ్వాలి? బకాయిలు మీరే కట్టుకోండి" అంటూ ఇంజినీరింగ్ కళాశాలల యాజమాన్యాలను బహిరంగంగా బెదిరించే విధంగా మాట్లాడారు. ఒకవైపు కాంగ్రెస్ ప్రభుత్వం రూ. వేల కోట్ల పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను చెల్లించకుండా విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తోంది. మరోవైపు కళాశాల యాజమాన్యాలపై ఒత్తిడి తెస్తూ బెదిరింపులకు దిగుతోంది. ఇటీవల ఇంజినీరింగ్ పూర్తయిన విద్యార్థులకు కనీసం ఉద్యోగ దరఖాస్తులు నింపడం కూడా రాదని హేళన చేసిన ముఖ్యమంత్రి, ఇప్పుడు ఏకంగా వారిని "క్రిమినల్స్", "వేస్ట్" అంటూ నోరుపారేసుకోవడం వారి అహంకార పూరిత వైఖరికి నిదర్శనం.

కాంగ్రెస్ పార్టీ ఆలోచనా విధానం చూస్తుంటే---రాష్ట్రంలో విద్యార్థులు ఎవరూ ఉన్నత చదువులు చదవకూడదని, ప్రతి ఒక్కరూ నిరక్షరాస్యులుగానే ఉండిపోవాలని వారు కోరుకుంటున్నట్లు స్పష్టమవుతోంది. యువతకు నాణ్యమైన విద్య, ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో సంపూర్ణంగా విఫలమైన ఈ ప్రభుత్వం, తన వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి విద్యార్థులపైనే ఇటువంటి నిందలు వేయడం దురదృష్టకరం. కాంగ్రెస్ ప్రభుత్వ ఈ విద్యార్థి వ్యతిరేక విధానాలను, సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను భారతీయ జనతా పార్టీ పెద్ద ఎత్తున ఉద్యమించి ఎండగడుతుంది.

ఇంజినీరింగ్ విద్యార్థుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే రాష్ట్ర విద్యార్థి లోకానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు డిమాండ్ చేశారు.

# మెట్రో ప్రయాణీకుల సౌకర్యవంతమైన ప్రయాణానికి మరిన్ని చర్యలు చేపట్టాలి

**●హెచ్ఎంఆర్ఎల్ బోర్డు అఫ్ డైరెక్టర్ల సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ సంజయ్ జాజు ఆదేశం**

**హైదరాబాద్ జూలై 31 జన తెలంగాణ**

మెట్రో రైల్ ప్రయాణీకులు సురక్షితంగా సులభతరంగా, సౌకర్యవంతంగా తమ గమ్యస్థానాలకు చేరడానికి తగు చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ సంజయ్ జాజు ఆదేశించారు. హెచ్ఎంఆర్ఎల్ బోర్డు అఫ్ డైరెక్టర్ల చైర్మన్ గా సంజయ్ జాజు తొలి సారిగా మెట్రో రైల్ నిర్వహణ, అభివృద్ధిపై సమీక్షించారు. బోర్డు అఫ్ డైరెక్టర్ల సమావేశం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అధ్యక్షతన ఈ రోజు (శుక్రవారం) సచివాలయంలో జరిగింది.

మెట్రో, ఆర్టీసీ వంటి ప్రజా రవాణా వ్యవస్థలు అన్నిటిలోను



ఒకే టికెట్ పై ప్రయాణించే విధానాన్ని అమలు చేసేలా తగు ప్రణాళిక ను రూపొందించాలని ఆయన సూచించారు. ఉమ్మడి యాప్ ని అభివృద్ధి చేసేలా టీజీఎస్ఆర్టీసీతో చర్చించాలని తెలిపారు. అలాగే మెట్రో ప్రయాణీకులకు రోజు వారీ, నెలవారీ పాస్ లను ప్రవేశపెట్టడానికి తగు మార్గాలను అన్వేషించాలని ఆయన ఆదేశించారు.

మెట్రో మొదటి దశ స్వాధీనం, రెండవ దశ అనుమతుల తాజా ప్రగతిని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమావేశంలో చర్చించారు. అదనపు బోగీలను వీలైనంత త్వరగా సమీకరించడానికి తగు చర్యలు చేపట్టాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అధికారులను ఆదేశించారు.

ఈ సమావేశంలో బోర్డు అఫ్ డైరెక్టర్లు మెట్రోపాలిటన్ ఏరియా, పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, రోడ్లు,రహదారులు, భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, డీజీపీ (శాంతి భద్రతలు) మహేష్ భగవత్, ఆర్థిక శాఖ ప్రత్యేక కార్యదర్శి శ్రీమతి సిక్తా పట్నాయక్, హైదరాబాద్ మెట్రో పాలిటన్ వాటర్ వర్క్స్, సీవరేజ్ బోర్డు ఎండీ కే.అశోక్ రెడ్డి, హెచ్ఎంఆర్ఎల్ మేనేజింగ్ డైరెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్, అదనపు మేనేజింగ్ డైరెక్టర్ బి.అజిత్ రెడ్డి, జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ శివేంద్ర ప్రతాప్ పాల్గొన్నారు.

# భూముల రీ-సర్వేను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలి : అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు

**అన్ని మండలాల్లో రీ-సర్వే పనులను వేగవంతం చేయాలి సహకరించని లైసెన్స్ సర్వేయర్ల లైసెన్సులు రద్దు చేస్తాం రెగ్యులర్, లైసెన్స్ సర్వేయర్లతో సమీక్ష నిర్వహించిన అదనపు కలెక్టర్**

**పెద్దపల్లి, జూలై-31: జన తెలంగాణ**

జిల్లాలో చేపడుతున్న భూముల రీ-సర్వే కార్యక్రమాన్ని నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని, అన్ని మండలాల్లో సర్వే పనులను వేగవంతంగా, పారదర్శకంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు ఆదేశించారు.శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో రెగ్యులర్ సర్వేయర్లు, లైసెన్స్ సర్వేయర్లతో నిర్వహించిన సమీక్ష సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని మండలాల్లో భూముల రీ-సర్వే ప్రక్రియను ప్రణాళికాబద్ధంగా చేపట్టి నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సూచించారు. సర్వే ప్రక్రియలో నిబంధనలు, పారదర్శకతను కచ్చితంగా పాటిస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పనులు నిర్వహించాలని తెలిపారు.ప్రతి సర్వేయర్‌కు కేటాయించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని, రీ-సర్వే పనుల నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. భూ రికార్డుల ఖచ్చితత్వం కోసం క్షేత్రస్థాయిలో పూర్తిస్థాయిలో పరిశీలన నిర్వహించాలని అన్నారు.భూముల రీ-సర్వే కార్యక్రమానికి సహకరించని లేదా నిర్లక్ష్యంగా వ్యవహరించే లైసెన్స్ సర్వేయర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే వారి లైసెన్సులను రద్దు చేస్తామని హెచ్చరించారు. రెగ్యులర్ సర్వేయర్లు, లైసెన్స్ సర్వేయర్లు పరస్పర సమన్వయంతో పనిచేసి రీ-సర్వే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు.జిల్లాలో రీ-సర్వే పనుల పురోగతి, మండలాల వారీగా చేపడుతున్న చర్యలు, ఎదురవుతున్న సమస్యలు, వాటి పరిష్కారంపై సమావేశంలో సమీక్ష నిర్వహించారు.ఈ సమావేశంలో పెద్దపల్లి ఆర్డీవో గంగయ్య, అదనపు సర్వేయర్ సోమేష్, రెగ్యులర్ సర్వేయర్లు, లైసెన్స్ సర్వేయర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పొట్టి శ్రీరాములు చౌరస్తాలో నూతన హైమాస్ట్ లైట్లను ప్రారంభించిన నగర మేయర్ కొలగాని శ్రీనివాస్

**●నగర సౌందర్యంతో పాటు రహదారి భద్రతకు ఆధునిక లైటింగ్ వ్యవస్థలు దోహదం చేస్తాయి -- మేయర్**

**కరీంనగర్ జూలై 31 జన తెలంగాణ**

కరీంనగర్ నగరంలోని పొట్టి శ్రీరాములు చౌరస్తాలో నూతనంగా ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లను నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా చౌరస్తాలో ఏర్పాటు చేసిన ఆధునిక లైటింగ్ వ్యవస్థను పరిశీలించిన మేయర్, నగరంలో ప్రధాన కూడళ్లను మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దడంతో పాటు రాత్రి వేళల్లో ప్రజలకు మెరుగైన వెలుతురు సౌకర్యం కల్పించడమే ఈ కార్యక్రమం లక్ష్యమని తెలిపారు.

మేయర్ మాట్లాడుతూ, నగర సౌందర్యాన్ని పెంపొందించడంతో పాటు రహదారి భద్రతను



మెరుగుపర్చేందుకు ఆధునిక లైటింగ్ వ్యవస్థలను దశలవారీగా ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ప్రజలకు సౌకర్యవంతమైన, సురక్షితమైన పట్టణ వాతావరణాన్ని కల్పించేందుకు నగరపాలక సంస్థ కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ వంగల పవన్ కుమార్, కో-ఆప్షన్ సభ్యులు కన్న కృష్ణ, నందకుమార్, నాయకులు గాజ శివరాం, ఎండి ముజీబ్, తనకు సాయి కృష్ణ, సొల్లు అజయ్ వర్మ, వరాల జ్యోతి, కైలాస నవీన్, కొడిత్యాల సురేష్ పాల్గొన్నారు.

# వనమహోత్సవం--2026 సందర్భంగా ఉచితంగా పండ్ల, ఔషధ మరియు అలంకరణ మొక్కలను పంపిణీ చేయనున్న హెచ్ఎండీఏ.

**హైదరాబాద్, జూలై 31, జన తెలంగాణ**
తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న వనమహోత్సవం--2026 కార్యక్రమంలో భాగంగా, హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (ఎవీణూా),అర్బన్ ఫారెస్ట్రీ విభాగం, కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ (జఖ=జు) కార్యక్రమం కింద, ఆగస్టు 1, 2026 (శనివారం) మధ్యాహ్నం 2.00 గంటలకు, హైదరాబాద్‌లోని నెక్లెస్ రోడ్ నర్సరీ మేళా ప్రాంగణంలో గృహాల కోసం ఉచిత మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది.

పట్టణ ప్రాంత ప్రజలు తమ ఇళ్లలో తోటలను అభివృద్ధి చేసుకోవడంతో పాటు రాష్ట్ర హరిత కార్యక్రమంలో భాగస్వాములు కావాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నారు. కార్యక్రమానికి హాజరయ్యే ప్రతి కుటుంబానికి ఐదు ఉచిత మొక్కలు అందజేయబడతాయి. వీటిలో పండ్ల మొక్కలు, ఔషధ మొక్కలు మరియు అలంకరణ మొక్కలు ఉంటాయి. ఈ కార్యక్రమం ద్వారా కుటుంబ పోషకాహారం, పర్యావరణ పరిరక్షణ మరియు పట్టణ హరితాభివృద్ధిని ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకున్నారు. హైదరాబాద్‌లో పచ్చదనాన్ని మరింత పెంపొందించేందుకు ప్రజల భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడంతో పాటు, వాతావరణ మార్పుల ప్రభావాన్ని తగ్గించడం, భూగర్భ జలాల సంరక్షణ మరియు జీవ వైవిధ్య పరిరక్షణకు ఈ కార్యక్రమం దోహదపడుతుంది. ప్రతి కుటుంబం మొక్కలను నాటి సంరక్షించడం ద్వారా ఆరోగ్యకరమైన, హరితవంతమైన కాలనీలను అభివృద్ధి చేయాలని హెచ్ఎండీఏ ఆకాంక్షిస్తోంది. ఈ కార్యక్రమాన్ని హెచ్ఎండీఏ అర్బన్ ఫారెస్ట్రీ విభాగం, సిటీ టెర్రస్ గార్డెనర్స్ (జు+) సంస్థ సహకారంతో నెక్లెస్ రోడ్ నర్సరీ మేళా ప్రాంగణంలో నిర్వహిస్తోంది.

పౌరులు, పర్యావరణ ప్రేమికులు, రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్లు, విద్యార్థులు మరియు కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని హెచ్ఎండీఏ విజ్ఞప్తి చేస్తోంది అలాగే, వృక్షారోపణ మరియు పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు ముద్రిత మరియు ఎలక్ట్రానిక్ మీడియా విస్తృత ప్రచారం అందించాలని కోరింది.

### కార్యక్రమ వివరాలు
కార్యక్రమం: వనమహోత్సవం--2026 సందర్భంగా ఉచిత మొక్కల పంపిణీ
నిర్వాహకులు: హెచ్ఎండీఏ -- అర్బన్ ఫారెస్ట్రీ (జఖ=జు)
సహకార సంస్థ: సిటీ టెర్రస్ గార్డెనర్స్ (జు+)
తేదీ: 1 ఆగస్టు 2026, శనివారం
సమయం:మధ్యాహ్నం 2.00 గంటలకు
వేదిక:నర్సరీ మేళా, నెక్లెస్ రోడ్, హైదరాబాద్
ప్రయోజనం: ప్రతి కుటుంబానికి ఐదు ఉచిత పండ్ల, ఔషధ మరియు అలంకరణ మొక్కలు.

# ప్రతీరోజు కనీసం 28 రేకుల బొగ్గు రవాణా చేయాలి

- **థర్మల్ కేంద్రాలకు బొగ్గు కొరత లేకుండా చూడాలి**
- **వర్షాకాలం వరదల సమయంలో స్థానిక ప్రభుత్వ యంత్రాంగంతో సమన్వయంతో పనిచేయాలి**
- **అన్ని ఏరియాల సమీక్షలో సీఎండీ డా. బుద్ధప్రకాష్ జ్యోతి ఆదేశాలు**

**హైదరాబాద్, జులై 31, జన తెలంగాణ**
రాష్ట్రంలో విద్యుత్ అవసరాలు పెరుగుతున్న నేపథ్యంలో రాష్ట్ర థర్మల్ విద్యుత్ కేంద్రాలకు నిరంతరాయంగా బొగ్గు సరఫరా చేసేందుకు సింగరేణి సంస్థ పూర్తిస్థాయిలో సంసిద్ధంగా ఉందని సీఎండీ డా. బుద్ధప్రకాష్ జ్యోతి తెలిపారు. థర్మల్ విద్యుత్ కేంద్రాల డిమాండ్ మేరకు రోజుకు 28 నుంచి 32 రేకుల ద్వారా నాణ్యమైన బొగ్గు సరఫరా చేయాలని అన్ని ఏరియాల జీఎంలకు ఆదేశాలు జారీ చేశారు.

హైదరాబాద్‌లోని సింగరేణి భవన్ నుంచి శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని ఏరియాల జనరల్




మేనేజర్లతో బొగ్గు ఉత్పత్తి, రవాణా, ఓవర్ బర్డెన్ తొలగింపు, నాణ్యత అంశాలపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు.

వర్షాల కారణంగా ఓపెన్‌కాస్ట్ గనుల ఉత్పత్తిపై కొంత ప్రభావం పడినా, ముందస్తు జాగ్రత్తలతో నిర్దేశిత ఉత్పత్తి లక్ష్యాలను తప్పకుండా సాధించాలని సూచించారు. అదే సమయంలో వర్షాకాలంలో భూగర్భ గనుల ఉత్పత్తిని పెంచేందుకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలన్నారు.

రాష్ట్ర విద్యుత్ అవసరాలకు తొలి ప్రాధాన్యం ఇస్తూ థర్మల్ విద్యుత్ కేంద్రాలకు 75-80 శాతం బొగ్గును సరఫరా చేస్తున్నట్లు తెలిపారు.

వర్షాకాలంలో గోదావరి పరివాహక ప్రాంతాల్లో వరద ముప్పును దృష్టిలో ఉంచుకుని, స్థానిక ప్రభుత్వ యంత్రాంగంతో సమన్వయం చేసుకుంటూ సింగరేణి రెస్క్యూ బృందాలు, ఇతర విభాగాల అధికారులు వెంటనే సహాయక చర్యల్లో పాల్గొనేలా సిద్ధంగా ఉండాలని ఆదేశించారు.

బొగ్గు ఉత్పత్తికి అనుగుణంగా అన్ని ఓపెన్‌కాస్ట్ గనుల్లో లక్ష్య సాధనపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఈ ఆర్థిక సంవత్సర లక్ష్యాలను పూర్తి చేయడంతో పాటు భవిష్యత్తులో 70 మిలియన్ టన్నుల ఉత్పత్తి లక్ష్యాన్ని, 500 మిలియన్ క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ తొలగింపు లక్ష్యాన్ని చేరుకునేందుకు కొత్త గనులకు అవసరమైన వివిధ అనుమతుల సాధన ప్రక్రియను ఇప్పటి నుంచే వేగవంతం చేయాలని సూచించారు.

సమావేశంలో డైరెక్టర్లు ఎల్.వి. సూర్యనారాయణ (ఆపరేషన్స్), డైరెక్టర్ కె. వెంకటేశ్వర్లు (పీ అండ్ పీ) , డైరెక్టర్ గౌతమ్ పోట్రు (పర్సనల్, ఫైనాన్స్), డైరెక్టర్ (ఈఎం) ఎం. తిరుమలరావు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూవ్‌మెంట్) బి. వెంకన్న, జీఎం (కోఆర్డినేషన్, మార్కెటింగ్) టి. శ్రీనివాస్, అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లు, కార్పొరేట్ విభాగాల జనరల్ మేనేజర్లు, శాఖాధిపతులు పాల్గొన్నారు.

# పాస్‌పోర్టు నుంచి ఉద్యోగం వరకు టామ్‌కాందే బాధ్యత

- **స్కిల్ యూనివర్సిటీల్లో రీసెర్చ్ సెంటర్ ఏర్పాటు చేయాలి**
- **ఏటీసీల్లో అత్యాధునిక కోర్సులకు ప్రాధాన్యం**
- **డిమాండ్‌కు తగినట్లు నర్సింగ్ కళాశాలల ఏర్పాటు**
- **శక్తి శాఖ సమీక్షలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి**

**హైదరాబాద్ జూలై 31 జన తెలంగాణ**
విదేశాల్లో ఉద్యోగాలకు అవసరమైన శిక్షణ, ఉద్యోగ మేళాలతో పాటు ఉద్యోగార్థులకు అవసరమైన పాస్‌పోర్టు, ఆయా దేశాల్లో వారికి ఉపాధి అవకాశాలు కల్పించే బాధ్యతను టామ్‌కాం తీసుకోవాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. శక్తి శాఖపై ఆ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామితో కలిసి సీఎం రేవంత్ రెడ్డి శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ఉత్తర తెలంగాణ నుంచి పెద్ద సంఖ్యలో కార్మికులు మధ్య ప్రాచ్య దేశాలకు వెళుతుంటారని, ఈ క్రమంలో వారు ఏజెంట్ల చేతిలో మోసపోయి ఇబ్బందిపడుతున్నారని సీఎం తెలిపారు. ఉపాధి నిమిత్తం విదేశాలకు వెళ్లే వారికి పాస్‌పోర్టులు ఇప్పించడంతో పాటు వారు వెళ్లే దేశాల్లోని మ్యాన్ పవర్ కంపెనీలతో ఒప్పందాలను టామ్‌కాం చేసుకోవాలని సీఎం సూచించారు. విదేశీ కంపెనీలతో టామ్‌కాం ఒప్పందం చేసుకోవడం ద్వారా అక్కడకు వెళ్లిన వారికి ఏవైనా ఇబ్బందులు ఎదురైతే చర్చలు జరపడానికి, వారికి న్యాయం చేయడానికి వీలుంటుందని సీఎం అభిప్రాయపడ్డారు. కార్మికులను విదేశాలకు తరలించే ఏజెంట్ల వివరాలు సేకరించి.. వారు పంపించే ప్రతి వ్యక్తి వివరాలు నమోదు చేయాలని సీఎం సూచించారు. ఈ వ్యవహారాల పర్యవేక్షణకు టామ్‌కాంకు మాజీ ఐఎఫ్ఎస్ అధికారిని సీఈవోగా నియమిస్తామని సీఎం తెలిపారు. ఉద్యోగార్థులకు లైట్ మోటార్ వెహికల్, హెవీ మోటార్ వెహికల్ డ్రైవింగ్‌లోనూ శిక్షణ ఇప్పించాలని సీఎం సూచించారు.

యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీలో నూతన ఆవిష్కరణలకు అవసరమైన రీసెర్చ్ సెంటర్ ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. జర్మనీ, జపనీస్, కొరియన్, చైనీస్, రష్యన్ తదితరు భాషలు నేర్చుకునేందుకు వీలుగా స్కిల్ యూనివర్సిటీలో ప్రత్యేక విభాగాన్ని నెలకొల్పాలన్నారు. విదేశీ భాషలు నేర్పేందుకు స్థానికంగా ఆ భాషలో పట్టున్న వారితో పాటు ఆయా దేశాలకు చెందిన శిక్షకులను రప్పించాలని సీఎం అన్నారు. యూనివర్సిటీ ప్రాంగణంలో రీలొకేటెడ్ చెట్లను నాటాలని సీఎం సూచించారు. ఉన్నత విద్యకు వెళ్లే విద్యార్థులకు ఓవర్సీస్ స్కాలర్‌షిప్‌లు ఇచ్చినట్లే, బ్లూ కాలర్ జాబ్‌లకు శిక్షణ పొందేవారందరికీ స్కాలర్‌షిప్‌లు ఇచ్చే అంశంపై అధ్యయనం చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు.

ప్రభుత్వ ఇంజినీరింగ్ కళాశాలలు, ఐటీఐలు, ఏటీసీలు, పాలిటెక్నిక్ కళాశాలల్లో చదివే విద్యార్థులకు పెద్ద కంపెనీల్లో ఇంటర్న్‌షిప్ చేసే అవకాశం కల్పించాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఓ వైపు చదువుకుంటూనే, మరో వైపు ఇంటర్న్‌షిప్ చేయడం ద్వారా వారికి స్టైఫండ్ లభిస్తుందని, భవిష్యత్‌లో చేయబోయే ఉద్యోగానికి సంబంధించిన నైపుణ్యాలు నేర్చుకుంటారన్నారు. ఏటీసీల్లో జు౦ సర్వీసులకు సంబంధించిన కోర్సులు, డ్రోన్ టెక్నాలజీ కోర్సులు ప్రవేశపెట్టాలని సీఎం సూచించారు. ఈవీల వాడకం విపరీతంగా పెరిగిన నేపథ్యంలో వాటి సర్వీసింగ్ చేయగలిగిన వారు అవసరమన్నారు. వ్యవసాయంలో డ్రోన్ల వినియోగం భారీగా పెరుగుతున్నందున డ్రోన్ టెక్నాలజీ కోర్సు ఉండాలని సీఎం సూచించారు.

దేశీయంగానూ, విదేశాల్లోనూ నర్సుల సేవలకు భారీ డిమాండ్ ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. పలు అభివృద్ధి చెందిన దేశాల్లో వృద్ధుల సంఖ్య పెరుగుతుండడంతో ఇంటికో నర్సు డిమాండ్ ఉందన్నారు. పెరుగుతున్న డిమాండ్‌కు అనుగుణంగా నర్సింగ్ కళాశాలలకు అనుమతులు ఇస్తున్నట్లు సీఎం తెలిపారు. సమీక్షలో సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ ఎన్.శ్రీధర్, శక్తి కార్యదర్శి హరిచందన, ఉపాధి, శిక్షణ డైరెక్టర్ నిర్మలా కాంతి వెస్లీ, యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# మండల బాడీ సమావేశం ఒక్కసారి కూడా ఏర్పాటు చేయలేని వాళ్ళు ఇన్చార్జిని విమర్శించే స్థాయా మీది

అల్లూరి జిల్లా
కొయ్యూరు మండలం రత్నం పేట పంచాయతీలో7 సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ ప్రస్తుత కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ సమ్మర్ల సాంబశివ. మరో సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ దారకొండ నారాయణమూర్తి అత్యవసర సమావేశం నిర్వహించడం జరిగింది
వీరు మాట్లాడుతూ కొయ్యూరు మండల పార్టీ అధ్యక్షుడు కాకూరి చంద్రావు అధ్యక్షుడిగా ఎన్నికయి కొయ్యూరు మండలంలో సంవత్సరం పైనే అవుతుంది కనీసం మండల స్థాయిలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులను కార్యకర్తలను కలిపి ఒక్క మండల బాడీ మీటింగ్ కూడా పెట్టలేని అసమర్థుడివి నియోజకవర్గ ఇన్చార్జి గిడ్డి ఈశ్వరి విమర్శించే స్థాయానిది కాదు.వైసిపి అధికారంలో ఉన్నప్పుడు ఇన్చార్జి గిడ్డి ఈశ్వరి బాదుడే బాదుడు కార్యక్రమాలను పార్టీ చేయమని ఇస్తే రావణా పల్లి పంచాయతీలో కార్యక్రమం చేయడానికి ఇన్చార్జి గిడ్డి ఈశ్వరి వస్తే పార్టీకి రాజీనామా చేస్తానన్న వ్యక్తివి అదే అప్పటి వైసిపి ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి గడపగడపకు ప్రోగ్రాంకు రావణాపల్లి వస్తే పంచాయతీలో భోజనాలు వండిపెట్టి దగ్గరుండి తిప్పిన వ్యక్తివి నువ్వు పార్టీ కోసం పనిచేసే ఈశ్వరిని కొయ్యూరు మండల క్లస్టర్ యూనిట్ బూత్ నామినేటెడ్ పదవుల్లో ఉన్నటువంటి వ్యక్తులను విమర్శించే స్థాయి నీకు లేదు.మన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకత్వం వైసిపి నాయకులతో మాట్లాడవద్దు అని కరాకండిగా చెప్తుంటే మీరు పబ్లిక్ గా శంకుస్థాపనలు ఆయా కార్యకర్తలకు జాయినింగ్ ఆర్డర్లు వైసీపీ నాయకులతో కలిసి ఇచ్చే మీరు మమ్మల్ని విమర్శించే స్థాయా మీది అన్నారు.గొలిసింగి సత్యనారాయణ అనే వ్యక్తికి ఆ రోజు ఎంపీపీగా కోరం సాలకపోతే అప్పటి వైసిపి పార్టీలో ఎమ్మెల్యేగా ఉన్నటువంటి గిడ్డి ఈశ్వరి ముగ్గురు ఎంపీటీసీల్ని మద్దతు ఇచ్చి ఆరోజు ఎంపీపీ చేయడం జరిగింది.
తర్వాత ఇంచార్జి గిడ్డి ఈశ్వరి తెలుగుదేశం పార్టీలోకి వచ్చిన తర్వాత అదే గొలిసింగి సత్యనారాయణని మండల పార్టీ అధ్యక్షుని చేసిన వ్యక్తి గిడ్డి ఈశ్వరి అని మర్చిపోయారా?అలాగే ఈరోజు కొర్రు రామ్మూర్తి అనే వ్యక్తికి అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి పదవిని గిడి ఈశ్వరి నియమిస్తే ఆ పదవుల పేరు చెప్పుకొని గిడ్డి ఈశ్వరి విమర్శిస్తే మీకు నైతిక విలువలు ఎక్కడ ఉన్నట్ల అని ప్రశ్నించారు.
దుచ్చరి చిట్టిబాబు,
గాడి శ్రీ రామ్మూర్తి మీరు సీనియర్లుగా ఇలాంటి తప్పుడు స్టేట్మెంట్లు ఇవ్వడం ఎంతవరకు కరెక్ట్. మీరు ఎప్పుడైనా మండలంలో కార్యకర్తలు అందరిని కూర్చోబెట్టి ఒక్కసారైనా మీటింగ్ పెట్టారా? కార్యకర్తలతో మాట్లాడారా?
కొయ్యూరు మండలంలో వైసీపీతో కలిసి పబ్లిక్ గా పని చేసేంది ఎవరో? ఎలక్షన్ వచ్చేసరికి అన్ని పార్టీల దగ్గర డబ్బులు దండుకునేది ఎవరో? అందరికీ తెలిసిన విషయమే! మొన్న జరిగిన ఎన్నికల ముందు నర్సీపట్నంలో అప్పటి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి విశ్వేశ్వర్ రాజు నర్సీపట్నంలో ఎవరింట్లో పెట్టి మీ దగ్గర ఉన్నటువంటి నాయకులు ఎంత మంది వెళ్లి ఆయన్ని కలిసి డబ్బులు తెచ్చుకున్నారో ప్రతి ఒక్కరికి తెలిసిన విషయమే.పార్టీ కోసం ఎవరు పని చేస్తున్నారో? పార్టీ రాష్ట్ర నాయకత్వానికి తెలుసు. ఈరోజు చేసే ప్రతి ఒక్కరు పని "మై టిడిపి యాప్లో" బాబు గారి డాష్ బోర్డులో ఉంటుంది.మీరు వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు ఎక్కడ ఉన్నారో ఎవరికీ తెలియదు. ఈ రోజు బాబు గారు 40 రోజుల్లో ఎలక్షన్ అనేసరికి ఈరోజు పదవుల కోసం సీనియర్లు అంటూ చెప్పుకొడానికి సిగ్గులేదా? పార్టీ కోసం పనిచేస్తున్న వాళ్ళని వైసీపీ వాళ్లు అంటారా? వైసిపి వాళ్ళు ఎవరో పత్రికలలోనే వస్తున్నాయి.
మేము చెప్పేది కాదు.
2014అధికారంలో ఉనప్పుడు మండలాల వారిగా దోసుకొని తిన్నట్టు అవటం లేదని మీ కడుపు మంట.ఇప్పుడు గిడ్డి ఈశ్వరి నాయకత్వంలో
గ్రామ స్తాయి కార్యకర్తలు మహిళలు ఆధ్వర్యంలో కొయ్యూరు మండలం ప్రశాంతంగా పని చేస్తున్నారు అని అన్నారు.
ఈ కార్యక్రమంలో
మండల పార్టీ ప్రధాన కార్యదర్శి తోట దొరబాబు, మండల ఉపాధ్యక్షురాలు గాం రమాదేవి, క్లస్టర్ ఇంచార్జ బోనంగి సత్యవతి,
బంటు లక్ష్మణ్ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు, కోకాస్టర్ పాడి వెంకటేష్,
చింతపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బండారు సాంబమూర్తి,కినిబెరి వరలక్ష్మి,తోకల దేవి, దారకొండ నారాయణమూర్తి,మాజీ సర్పంచ్ లింగేటి శంకర్రావు, మాజీ సర్పంచ్ కుని శెట్టి చంద్రావు, మాజీ సర్పంచ్ బంటు లక్ష్మయ్య,మాజీ ఎంపీటీసీ కసవరాజు, అచ్చయ్య నాయుడు మాజీ కోఆపరేటివ్ డైరెక్టర్, సుంకరి బాలకృష్ణ యూనిట్ ఇంచార్జ్ లోతా సింహాచలం యూనిట్ ఇంచార్జ్ గాలి చిన్నారావు యూనిట్ ఇంచార్జ్ కుని శెట్టి సత్తిబాబు యూనిట్ ఇంచార్జ్ కూడా సతీష్ గ్రామ కమిటీ అధ్యక్షుడు.కుమార్పు లావరాజు గ్రామ కమిటీ అధ్యక్షులు. లింగేటి సోంబాబు గ్రామ కమిటీ ప్రధాన కార్యదర్శి పొట్టిగా అర్జున్ గ్రామ కమిటీ అధ్యక్షుడు. పల్లి అప్పారావు గ్రామ కమిటీ అధ్యక్షులు. పొట్టిగా సింహాచలం గ్రామ కమిటీ ప్రధాన కార్యదర్శి.

# ఉద్యోగులకు ?ఇచ్చిన హామీ నిలబెట్టుకున్న ప్రజా ప్రభుత్వం

**100 రోజుల్లో రూ. 6,000 కోట్ల బకాయిల చెల్లింపులు**
**సీఎం రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశాలతో ? మరో రూ. 2 వేల కోట్లు విడుదల చేసిన ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా**
**ఉద్యోగుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని చాటుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం**

**హైదరాబాద్ జూలై 31 జన తెలంగాణ**
ఉద్యోగ జేఏసీ నాయకులకు ఇచ్చిన హామీ మేరకు 100 రోజుల్లో రూ. 6,000 కోట్ల బకాయిలను విడుదల చేస్తామన్న మాటను తెలంగాణ ప్రభుత్వం నిలబెట్టుకుంది. తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమమే ధ్యేయంగా ముందుకుసాగుతూ తమ చిత్తశుద్ధిని మరోసారి చాటుకుంది. ? ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కల స్పష్టమైన ఆదేశాల మేరకు ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా గురువారం మరో రూ. 2 వేల కోట్ల నిధులను విడుదల చేశారు. దీంతో ప్రభుత్వం ఉద్యోగులకు ఇచ్చిన హామీ ప్రకారం మొత్తం రూ. 6 వేల కోట్ల బకాయిలను చెల్లించింది.
మూడు విడతల్లో రూ. 6,000 కోట్లు
గత మే 29న
మొదటి విడత గా రూ. 2,000 కోట్లు, జూన్ 30న
రెండో విడతగా రూ. 2,000 కోట్లు, ?మూడో విడత మరో రూ. 2,000 కోట్లు (గురువారం) విడుదల చేశారు.
పదవీ విరమణ పొందిన ఉద్యోగుల సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోంది. విశ్రాంత ఉద్యోగులకు సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కమ్యూటేషన్ బకాయిలన్నింటినీ ప్రభుత్వం ఈ నిధులతో పూర్తిగా చెల్లించింది. రాబోయే రోజుల్లో మిగిలిన ఇతర బకాయిలను కూడా ఇదే రీతిలో క్రమపద్ధతిలో క్లియర్ చేస్తామని ఆర్థిక శాఖ స్పష్టం చేసింది.
ప్రభుత్వం ఉద్యోగుల బకాయిల నిధులు విడుదల చేయడంపై రాష్ట్రవ్యాప్తంగా ఉన్న లక్షలాది మంది ఉద్యోగులు, రిటైర్డ్ సిబ్బంది తీవ్ర హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. ఆర్థిక ప్రతికూల పరిస్థితుల్లోనూ ఉద్యోగుల సమస్యల పట్ల ప్రభుత్వం చూపిస్తున్న సానుకూల ధోరణి అభినందనీయమని ఉద్యోగ జేఏసీ నేతలు కొనియాడారు. సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కలకు వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ప్రజా సమస్యల పరిష్కారంలో వేగం పెంచాలి..

**హుజూరాబాద్ ఆర్డీవో కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించిన జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా**
**ఎస్ఐఆర్ ప్రక్రియ, ప్రజావాణి, భూ భారతి దరఖాస్తులపై సమీక్ష..**



**కరీంనగర్, జూలై 31: జన తెలంగాణ**
ప్రజలకు సంబంధించిన ప్రతి దరఖాస్తును నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని, ప్రభుత్వ సేవలు ప్రజలకు వేగంగా అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా సూచించారు.
శుక్రవారం రాత్రి హుజూరాబాద్ ఆర్డీవో కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించిన ఆమె కార్యాలయ పనితీరును పరిశీలించి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ముందుగా కార్యాలయంలోని వివిధ విభాగాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్, అనంతరం ఆర్డీవో జల కుమారి, తహసీల్దార్ నరేందర్‌తో సమావేశమై డివిజన్ పరిధిలో అమలవుతున్న వివిధ ప్రభుత్వ కార్యక్రమాలపై సమగ్రంగా సమీక్షించారు.
ఈ సందర్భంగా ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమం పురోగతిపై ఆరా తీశారు. ఇంటింటి సర్వే, దరఖాస్తుల పరిశీలన, ఓటరు జాబితా సవరణ ప్రక్రియను మరింత వేగవంతంగా పూర్తి చేయాలని ఆర్డీవోకు సూచించారు. ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పారదర్శకంగా ప్రక్రియను నిర్వహించాలని ఆదేశించారు.
అదేవిధంగా ప్రజావాణిలో అందుతున్న వినతులు, భూ భారతి--సాదా బైనామా దరఖాస్తుల స్వీకరణ, పరిశీలన, పరిష్కార ప్రక్రియపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అర్హులైన దరఖాస్తుదారులకు ఎలాంటి జాప్యం లేకుండా సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.
డివిజన్ పరిధిలో పారిశుద్ధ్యం, ఆరోగ్య సేవలు, తాగునీటి సరఫరా, వర్షాకాలంలో చేపడుతున్న ముందస్తు చర్యలపై కూడా కలెక్టర్ అధికారులను ప్రశ్నించారు. సీజనల్ వ్యాధుల నివారణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని, గ్రామాలు, పట్టణాల్లో పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.
ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని ఆదేశించారు.
ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా స్పష్టం చేశారు.

# పీవోకేలో దాడులు.. తీవ్రంగా స్పందించిన భారత్

దిల్లీ: పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని (గూఖ) పౌరులపై పాక్ ప్రభుత్వం అరాచకంగా వ్యవహరిస్తోందని భారత్ మండిపడింది. దీనిని అంతర్జాతీయ సమాజం గమనించి.. పాక్‌ను జవాబుదారీ చేయాలని పిలుపునిచ్చింది. ఈ మేరకు దిల్లీలో నిర్వహించిన మీడియా సమావేశంలో భారత విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జయస్వాల్ (=ఖఅసష్ట్రఅతీ జీఖఅంఝఞశ్రీ) మాట్లాడారు. పీవోకేలో స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా జులై 27 నుంచి జరుగుతున్న సైన్యం దాడుల్లో 40 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. దీనిపై జయస్వాల్ తీవ్ర స్థాయిలో స్పందించారు. సామాన్య పౌరుల పట్ల పాక్ సైన్యం నిరంకుశంగా ప్రవర్తిస్తోందని ఆక్షేపించారు. పీవోకేలోని ప్రజలను పాక్ రక్షణశాఖ మంత్రి శత్రువులుగా అభివర్ణించారని, ఆ తర్వాతే వారిపై సైన్యం దాడుల్ని తీవ్రం చేసిందని అన్నారు. మరోవైపు భారత్‌ను దెబ్బతీసేందుకు పాక్ గతంలో ముజాహిదీన్లకు శిక్షణ ఇచ్చి, ఆయుధాలు సమకూర్చిందని జయస్వాల్ అన్నారు. వారే ఇప్పుడు తమ తుపాకులను సొంతం దేశంపై గురిపెట్టారని, ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆయుధాలు చేపట్టారని ఆయన పేర్కొన్నారు.

